జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 99 | హైదరాబాద్, ఫిబ్రవరి 02 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00



# బడ్జెట్ 2023-24

## మొత్తం బడ్జెట్ 45.03 లక్షల కోట్లు

ఢిల్లీ: భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2023-24 కేంద్ర బడ్జెట్‌ను బుధవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు.ఆమె బడ్జెట్ ప్రసంగం ఒక గంట 27 నిమిషాల పాటు సాగింది.నిర్మల సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ప్రసంగం ప్రారంభిస్తూ భారత ఆర్థిక వ్యవస్థ సరైన మార్గంలో వెళ్తోందని అన్నారు.కోవిడ్ సమయంలో ఒక్కరు కూడా ఆకలితో పడుకోరాదనే లక్ష్యంతో 80 కోట్ల మందికి కేంద్రం ఉచితంగా ఆహార ధాన్యాలు ఇచ్చిందని, ఇలా 28 నెలల పాటు ఇచ్చిందని నిర్మల చెప్పారు.ప్రపంచమంతా సవాళ్లు ఎదుర్కొంటున్న ఈ సమయంలో జీ20 సమావేశాలకు అధ్యక్షత వహించడమనేది ప్రపంచ ఆర్థిక క్రమంలో భారత్ మరింత బలపడేందుకు దోహదపడుతుందని ఆమె అన్నారు. (మిగతా 5లో..)

### సభలో నవ్వులు...



ఈ ప్రకటన సందర్భంగా ఒక సరదా ఘటన చోటు చేసుకుంది. తుక్కు విధానం గురించి ప్రకటిస్తూ "పొల్యూటెడ్ వెహికల్" అనబోయి నిర్మలా సీతారామన్ "పొలిటికల్ వెహికల్" అని పలకడంతో అందరూ ఒక్కసారిగా నవ్వారు.తర్వాత నిర్మలా సీతారామన్ సైతం నవ్వుతూ తప్పును సవరించుకొని ప్రసంగాన్ని కొనసాగించారు.

- ప్రణాళికా వ్యయం: 19.44లక్షల కోట్లు
- ప్రణాళికేతర వ్యయం:25.59 లక్షల కోట్లు
- కేంద్ర పథకాలకు కేటాయింపులు: 14.68 లక్షల కోట్లు
- పన్నుల్లో రాష్ట్రాలకు ఇచ్చే వాటా: 513 లక్షల కోట్లు
- జీఎస్టీ ఆదాయం: 9.57లక్షల కోట్లు
- పన్ను రూపేణా ఆదాయం: 33.61 లక్షల కోట్లు
- కేంద్రం ఆదాయంలో రాష్ట్ర పన్నుల వాటా:10.22 లక్షల కోట్లు

# దొంగిలించలేని ఒక అపురూపమైన వస్తువు విద్య: కేటీఆర్

రాజన్న సిరిసిల్ల : విద్య అనేది మన నుంచి దొంగిలించలేని ఒక అపురూపమైన వస్తువు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. గంభీరావు పేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేజీ టు పీజీ క్యాంపస్‌ను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ ప్రసంగించారు. రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేజీ టు పీజీ వరకు ఒకే ఆవరణలో నెలకొల్పుతామని 2004లోనే కేసీఆర్ చెప్పారు. ఆనాటి మాట కేసీఆర్ నిలబెట్టుకున్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో భారతదేశంలో




ఎక్కడా లేని విధంగా విద్యకు పెద్దపీట వేశామన్నారు. కేజీ నుంచి పీజీ దాకా చక్కటి ప్రమాణాలతో బ్రహ్మాండమైన విద్యను అందిస్తున్నాం. మన పిల్లలను ప్రపంచంతో పోటీ పడే విధంగా తయారు చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు స్థాపించాం అని కేటీఆర్ తెలిపారు. గురుకుల విద్యార్థులకు సంబంధించి ఒక్కొక్కరిపై రూ. లక్షా 20 వేలు ఖర్చు పెడుతున్నాం. విద్య అనేది మన నుంచి దొంగిలించలేని ఒక అపురూపమైన వస్తువు. విద్య ద్వారా సమకూరే జ్ఞానాన్ని ఎవరూ కూడా తస్కరించలేరు. అందుకే సీఎం కేసీఆర్ నాయకత్వంలో మన ఊరు – మన బడి పేరిట రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను మూడు దశల్లో అభివృద్ధి చేస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ పుట్టి ఎనిమిదిన్నరేండ్లు అవుతుంది. 75 ఏండ్ల స్వతంత్ర్య భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, సంక్షేమాన్ని తెలంగాణలో తీసుకుపోతున్నాం. ఈ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం, పరిశ్రమలు, వాణిజ్య రంగాల్లో వేలు పెట్టి చూపే పరిస్థితి లేదన్నారు. ప్రజల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా, అభివృద్ధే మా కులం, సంక్షేమమే మా మతం, జనహితమే మా అభిమతం అనే దిశగా ముందుకు పోతున్నాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు..

# రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

## స్పీకర్ పోచారం



ఈ నెల 3 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని శాసనసభా పతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీస్‌శాఖ అధికారులతో శాసనసభలో బుధవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజన్‌కుమార్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ సమావేశాల పనితీరుదేశంలోనే ఆదర్శంగా ఉందన్నారు. శాసనసభ సమావేశాల హుందాతనాన్ని, ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ ప్రతి అంశంపై సమగ్రంగా చర్చించాలన్నారు. అసెంబ్లీ సమావేశాలు పారదర్శకంగా జరిగేందుకు ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలని కోరారు.సభ్యులు అడిగిన ప్రశ్నలకు వేగంగా సమాధానం ఇవ్వాలని సూచించారు. గత సమావేశాలకు సంబంధించిన ప్రశ్నలకు పెండింగ్‌లో ఉన్న జవాబులను వెంటనే పంపాలన్నారు. సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్‌లో అందించాలని చెప్పారు. సమావేశాలు జరిగే రోజుల్లో ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు అందుబాటులో ఉండాలని, ప్రతి శాఖ తరపున ఓ నోడల్ అధికారిని నియమించాలన్నారు. శాసనసభ కమిటీలకు అవసరమైన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. శాసనసభ పరిసరాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా భద్రత కట్టుదిట్టం చేయాలని సూచించారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అద్భుతమైన పథకాలను అమలు చేస్తోందన్న ఆయన.. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వానికి పేరును తీసుకువస్తున్నారన్నారు. (మిగతా 5లో..)

# కొన్ని రాష్ట్రాలకే ఈ బడ్జెట్ : ఎమ్మెల్సీ కవిత




హైదరాబాద్: ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఇవాళ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కొన్ని రాష్ట్రాలకు చెందిన బడ్జెట్‌లా ఉందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మోదీ ప్రభుత్వం విఫలం అయ్యిందనడానికి ఈ బడ్జెటే ఉదాహరణ అని ఆమె అన్నారు. 10 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు కల్పిస్తారని ఆశించామని, ఎందుకంటే తెలంగాణలో ఉద్యోగులకు మంచి జీతాలు ఇస్తున్నామని, ప్రస్తుతం మంత్రి ప్రకటించిన రిబేట్ ఎవరికీ ఉపయోగపడదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.అసెంబ్లీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు లేదా బీజేపీ పాలిత రాష్ట్రాలకు మాత్రం లబ్ధి చేకూరేలా కేంద్రం డెవలప్మెంట్ ప్రాజెక్టులను ప్రకటించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మౌళికసదుపాయాల కల్పన కోసం పదివేల కోట్లు కేటాయిస్తున్నారని చెప్పారని, కానీ ఎటువంటి మౌళికసదుపాయాలో ఆ బడ్జెట్‌లో వెల్లడించలేదని ఆమె విమర్శించారు. సుమారు వెయ్యి కోట్ల వరకు కేంద్రం తమకు రుణపడి ఉందని, ఆ బాకీలు చెల్లించాలని ఆర్థికమంత్రిని కోరుతున్నట్లు కవిత తెలిపారు.

# తెలంగాణకు మళ్లీ మొండి చేయి: హరీష్ రావు

హైదరాబాద్ :కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై మంత్రి హరీష్ రావు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది రైతు, పేదల వ్యతిరేక బడ్జెట్ అని విమర్శించారు. తాజా బడ్జెట్ లో కేంద్రం తెలంగాణకు మరోసారి మొండిచేయి చూపిందని, అసలు ప్రాధాన్యత కలిగిన రంగాలను గాలి కొదిలేసిందని మండిపడ్డారు. కేంద్రం



రూపొందించిన బడ్జెట్ దేశ రైతాంగాన్ని, అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను నిరుత్సాహపరిచే విధంగా ఉందని హరీష్ అభిప్రాయపడ్డారు. తొమ్మిదేళ్లుగా తెలంగాణ అడుగుతున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గురించి ఈసారి బడ్జెట్ లోనూ ప్రస్తావించకపోవడంపై ఆయన ఫైర్ అయ్యారు.విభజన హామీల్లో ఓ ఒక్కదాన్ని కేంద్రం అమలు చేయలేదని హరీష్ విమర్శించారు. రాష్ట్రంలోని ఏ ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వలేదని మండిపడ్డారు. రాష్ట్రంలోని నేతన్నలకు జీఎస్టీ రాయితీలు, ప్రత్యేక ప్రోత్సాహాలు ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టారు. బడ్జెట్‌లో రైతులకు సంబంధించిన నిధుల్లో భారీగా కోత పెట్టారన్న హరీష్.. ఎరువుల సబ్సిడీలు తగ్గించడంతో పాటు గ్రామీణ ఉపాధి హామీ నిధుల్లో కోత పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు, సింగరేణి కార్మికులకు ఇచ్చిన పన్ను మినహాయింపులు కూడా ఏమీ ఆశాజనకంగా ఏమీ లేదన్న హరీష్ ఇది కేవలం భ్రమల బడ్జెట్ అని అన్నారు.

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా!
జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,ఫూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5. డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## సబ్ జైలును ఆకస్మిక తనిఖీ చేసిన సివిల్ జడ్జి యుండి అసదుల్లా షరీఫ్




లక్షెట్టిపేట, ఫిబ్రవరి 01, ప్రజాపాలన:పట్టణం లోని స్థానిక సబ్ జైల్ ను జూనియర్ సివిల్ జడ్జి యుండి అసదుల్లా షరీఫ్ బుదవారం సాయంత్రం ఆకస్మికంగా తనికీ చేశారు. సబ్ జైల్ లోని పరిసరాలను పరిశీలించి ఖైదీలకు అందుతున్న వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలిగి జీవితం లో మంచి వైపు అడుగులు వేయాలన్నారు. క్షణికావేశంలో చేసిన తప్పులకు జీవితాలను వృధా చేసుకోవద్దని హితవు పలికారు. ఈ తనికీలో న్యాయమూర్తి వెంట బార్ అసోసియేషన్ జెనరల్ సెక్రెటరీ ఎస్. ప్రదీప్ కుమార్,న్యాయవాది తాజోద్దీన్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారిణి



కోరుట్ల, ఫిబ్రవరి 01 ( ప్రజాపాలన ప్రతినిధి ):కోరుట్ల మండలం సర్పరాజుపూర్ గ్రామంలోని రైతుల వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిని ఆర్.నాగమణి స్థానిక సర్పంచ్ దానవేని మల్లయ్య యూత్ మండల అధ్యక్షులు నత్తి రాజ్ కుమార్ గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు నత్తి మహేష్ రిపోర్టర్ బైరి సాయికిరణ్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నందున రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు పురుగు ఎక్కువగా ఉన్న పొలాలలో కీర్తవ్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ మయూన్ ఎకరానికి 40 గ్రాముల చొప్పున పిచికారి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దానవేణి మల్లయ్య , బి.అర్.ఎస్ మండల యూత్ అధ్యక్షులు నత్తి రాజ్ కుమార్, గ్రామ అధ్యక్షులు నత్తి మహేష్ వార్డు సభ్యులు కొక్కు తిరుపతి, ఉప సర్పంచ్ సతీష్, ఎగుర్ల తిరుపతి, రిపోర్టర్ బైరి సాయికిరణ్ , రాజన్న, బక్కన్న గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ బదిలీతో విద్యార్థి, యువజన,సంఘాల సంబరాలు



ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 01 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ బదిలీపై విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ చౌక్ ఎదుట బాణాసంచ పేల్చి, మిఠాయిలు పంచుకొని, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ జిల్లాలోని అవినీతి అధికారులు, జిల్లాలో జరిగిన అక్రమాలపై మెతక వైఖరి వహించడంతో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ని వెంటనే బదిలీ చేయాలని పలు ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇలాంటి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ ను బదిలీ చేయడం హర్షించదగ్గ విషయమని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నిన్న పోస్టింగ్ ఇచ్చినా కొత్త కలెక్టర్ 24 గంటల లోపే వేరే జిల్లాకు కేటాయించారని, జిల్లాకు ఇన్చార్జి కలెక్టర్ పాలన వద్దని, వెంటనే రెగ్యులర్ కలెక్టర్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి పటేల్, అంబాల రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మసాడే చరణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, తిరుపతి, ప్రణయ్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



మధిర రూరల్ ఫిబ్రవరి 1 ప్రజాపాలన ప్రతినిధిమధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను మాటూరుపేట గ్రామంలో బాధితుడు ముదిగొండ సుబ్బయ్యకు వారి ఇంటి వద్ద న్యాయవాది నెల్లూరి రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తలపురెడ్డి కృష్ణారెడ్డి చేతుల మీదగా అందించారు. ఈ సందర్భంగా బాధితుడు ముదిగొండ సుబ్బయ్య మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పంపిణీ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, కరణం పురుషోత్త, ముదిగొండ సతీష్, ముదిగొండ వెంకట్ నారాయణ, దనిశెట్టి అప్పారావు,రెంటపల్లి శ్రీనివాసరావు, చిలువేరు శాంతయ్య ఉన్నారు.

# వికారాబాద్ జిల్లాకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించండి

## నిధులు కేటాయించి న్యాయం చేయండి చేతకాకపోతే దిగిపోండి జిల్లా టీ.జెఏ.సి చైర్మన్ ముకుంద నాగేశ్వర్



వికారాబాద్ బ్యూరో 1 ఫిబ్రవరి ప్రజాపాలన : తొమ్మిది ఏళ్ల తెలంగాణ స్వరాష్ట్రంలో పరిగి నియోజకవర్గానికి మాటలు సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ కు అభివృద్ధి మూటలు అన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని జిల్లా టీ.జెఏ.సి చైర్మన్ ముకుంద నాగేశ్వర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూళఈ బడ్జెట్ లో నైనా ఈ ప్రాంత ప్రజలకు అత్యధిక నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.తొమ్మిది ఏళ్ల తెలంగాణ రాష్ట్రంలో పూర్వ రంగారెడ్డి జిల్లా పూర్తిగా నిర్లక్ష్యానికి, విధ్వంసానికి గురైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోవు బడ్జెట్ లో నైనా పూర్వ రంగారెడ్డి జిల్లాలోని మూడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పూర్వ రంగారెడ్డి జిల్లాలో పనులకు, పరిగి, వికారాబాద్ లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల భవనాలకు, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల భవనాలకు నిధులు కేటాయించాలని కోరారు. నూతన వికారాబాద్ జిల్లాలో గ్రామీణ విశ్వవిద్యాలయం, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, మహిళా గురుకుల బీసీ, ఎస్టీ డిగ్రీ కళాశాలలు మంజూరుతో పాటు రాబోవు సంవత్సరం నుండి ప్రారంభించుటకు నిధులు కేటాయించాలన్నారు. పరిగిని నూతన రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడంతో పాటు నూతన మండలాలకు మండల కార్యాలయాల భవనాలకు నిధులు మంజూరు చేయాలన్నారు. వికారాబాద్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు 500 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత 2014,2018 ఎన్నికల హామీలైనటువంటి తాండూరులో స్టోన్ క్రషింగ్ పరిశ్రమ, కందిబోర్డు, పరిగిలో పాలిటెక్నిక్ కళాశాల, పరిగిలో రైతు బజార్ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. యాదాద్రి అభివృద్ధి తరహాలో అనంతగిరి, దామగుండం,పాంబండ, రాకంచెర్ల దేవాలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలన్నారు. లక్నాపూర్, దౌల్తాబాద్, సాలార్ నగర్, బొమ్రాస్పేట్ చెరువులను లక్కవరం చెరువు తరహాలో అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రతి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, ప్రతి నియోజకవర్గ కేంద్రంలో స్టేడియం నిర్మాణానికి నిధులు అత్యంత ఆవశ్యకమని వివరించారు. తొమ్మిది ఏళ్లలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక, వివక్షకు గురైన ఈ ప్రాంతానికి ఈ బడ్జెట్ లో నైనా అత్యధిక నిధులు కేటాయించి న్యాయం చేయండి లేకపోతే రాబోవు ఎన్నికలలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించిన కేంద్ర బృందం



శంకరపట్నం జనవరి 31 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండల కేంద్రం లోని ప్రాదామిక ఆరోగ్య కేంద్రంను 2 రోజులుగా తానిఖి నిర్వహించినా జాతీయ నాణ్యత అంచనా బృంధం ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల సేవలు అభినందనీయంగా ఉన్నాయని మంగళవారము ఏర్పటు చేసినా సమావేశంలో కేంద్ర బృందం సభ్యులు డాక్టర్ అబ్దుల్ ఆఫీజ్ అన్నారు. కేంద్ర బృందం సభ్యులు శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, 108 వాహన వైద్య సేవలను, మండల పరిధిలో పలు గ్రామాల్లో ప్రభుత్వ వైద్యశాలలు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో సోమ, మంగళవారలలో పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం సభ్యులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను మండల ప్రాథమిక వైద్య అధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో అందుతున్నాయని, తమ క్షేత్రస్థాయి పరిశీలనలో వెల్లడైందని, ప్రభుత్వ వైద్యశాల సేవలు, వైద్య సిబ్బంది పనితీరు, వైద్యశాల పరిసరాలు, సౌకార్యాలు బాగుండడం అభినందనీయమన్నారు. మండల ప్రజలు ప్రభుత్వ వైద్యశాల సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని కేంద్ర బృందం సభ్యులు మండల ప్రజలకు సూచించారు. ఈ రోజు కేంద్రం బృంద సబ్యురాలుకి స్థానిక ఆశా కార్యకర్త లలిత హిమోగ్లోబిన్ పరీక్ష చేసి వారి మన్ననలు అందుకొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో జుబేరియా, హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో చందు, కేంద్ర బృందం సభ్యురాలు డాక్టర్ జ్యోతి సి%శీ%లోట్, మండల వైద్య అధికారి వేణుగోపాల్, ఫార్మసిస్ట్ మతిన్, వైద్యశాల సిబ్బంది సంధ్యారాణి, ఉమా, వెంకటలక్ష్మి, ఇందిరా, తదితరులు ఉన్నారు.

## ఇంటి పైకప్పు ఉరి వేసుకొని ఆత్మహత్య

శంకరపట్నం ఫిబ్రవరి 01 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామంలో మార్క తిరుపతి (58) అనే వ్యక్తి గురువారం ఇంటి పైకప్పుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య భాగ్యలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం తన భర్త వృత్తిరీత్యా గౌడ కులస్తుడైన గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇంటి వద్దే ఉంటున్నాడు. 21 సంవత్సరాలు కొడుకు కొంత కాలం క్రితమే చనిపోవడంతో మానసిక ఒత్తిడికిలోనై పక్షవాతం రావటంతో మంచాన పడ్డాడు. గురువారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పైకప్పుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు పెళ్లి అయిన కుమార్తెలు ఉన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రికార్డుల సామాజిక తనిఖీ



హుజూరాబాద్ ఫిబ్రవరి ప్రజాపాలన రిపోర్టర్:హుజురాబాద్ పట్టణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన ప్రజావేదిక, గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల వివరాలను కరీంనగర్ అంబుడ్స్ మెన్ ఏ.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హుజురాబాద్ మండలంలోని అన్ని గ్రామాల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల రికార్డులను తనిఖీ నిర్వహించారు.

## రాష్ట్రస్థాయి విజార్డ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక: ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్



ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు జి వర్షిత్, ఎం అక్షిత, జిల్లాస్థాయి స్పెల్ విజార్డ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ బుధవారం తెలిపారు. మంగళవారం కాగజ్ నగర్ లో ఈ ఎల్ టి ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి గుండేటి వర్షిత్ ప్రథమ స్థానం, 9వ తరగతి విద్యార్థి ఎం అక్షిత ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఆంగ్ల ఉపాధ్యాయురాలు రేష్మ పర్వీన్, భాగ్యశ్రీ, అరుణ, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## కేశవపట్నం ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో ఎమ్మెల్యే



శంకరపట్నం ఫిబ్రవరి 01 ప్రజాపాలన ప్రతినిధి:శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం ఉన్నత పాఠశాలలో బుధవారం మన ఊరు మన బడి కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 23 లక్షల నిధులతో పాఠశాలలో విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, ఓపెన్ హాల్ నిర్మాణాలను ప్రారంభించారు. అదే విధంగా కేశవపట్నం యువకుల కోరిక మేరకు 4లక్షల రూపాయల వ్యయంతో ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు భూమి పూజ చేశారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కీ, జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఉమేంతలా సరోజన, ఉప సర్పంచ్ గజ్జెల్లి హన్మంతు, గ్రామ వార్డు సభ్యులకు గ్రామ యువకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ లు బొజ్జ కవిత, ఎనుగుల అనిల్, రైతు బందు సమితి సభ్యుడు కొత్తపల్లి రవి, కో ఆప్షన్ సబ్యుడు గుర్రం రామస్వామి, పాఠశాల హెచ్ఎం మమత గౌతమి, అధ్యాపక సిబ్బంది, పాఠశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఆర్థిక బడ్జెట్ లాగా లేదు, ఇది ఎన్నికల ఎత్తుగడే : ఓయూ జెఏసి కన్వీనర్ అనిల్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 01, ప్రజాపాలన, ప్రతినిధి : కేంద్ర ఆర్థిక బడ్జెట్ లాగా లేదని, ఇది కేవలం కర్ణాటక రాష్ట్ర బడ్జెట్ లాగే ఉందని, ఓయూ జేఏసీ కన్వీనర్ అనిల్ కుమార్ కామ్రే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర బడ్జెట్ ఇది కేవలం కొన్ని రాష్ట్రాల బడ్జెట్ లాగానే ఉందని, జాతీయ బడ్జెట్ లాగా లేదని అన్నారు. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మొత్తానికి ఎన్నికల బడ్జెట్ ను ప్రతిపాదించారని, త్వరలో ఎన్నికలు జరగనున్న కర్ణాటక కు ప్రత్యేక అదనపు నిధులు కేటాయించారని, ఇది ఎన్నికల ఎత్తుగడే అన్నారు. ద్రవ్యోల్బణాన్ని ఎలా తగ్గిస్తారని, విమర్శించారు.

## గద్దపాకలో బాధిత కుటుంబానికి పరామర్శ



శంకరపట్నం జనవరి 31ప్రజాపాలన రిపోర్టర్ : శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన కనుకుట్ల మల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబానికి బారతీయ జనతా పార్టీ మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు ఇచ్చినా 50 కేజీల బియ్యాన్ని బాధిత కుటుంబానికి మంగళవారము బీజేపీ నాయకులు అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగ జైపాల్, బూత్ కమిటీ అధ్యక్షుడు పులికోట అనిల్, బూత్ అధ్యక్షుడు జంగ సతీష్, గొర్ల రాజకుమారు, పులికోట శ్రీనివాస్, శనిగరం భూమయ్య, గోపాల దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నివేదిక పాదయాత్ర ను మంచాల మండల ప్రజలు స్వాగతించారు



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 1 ప్రజాపాలన ప్రతినిధి: ప్రగతి నివేదన యాత్ర 11వ రోజు మంచాల మండలంలోని రంగాపూర్ , చీదేడు గ్రామాలలో గడప గడపకు నిర్వహించడం జరిగింది ప్రగతి నివేదన యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ప్రజల సంపూర్ణ మద్దతు తెలుపుతూ వారి కుటుంబానికి పొందినటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ గ్రామంలో జరిగిన అభివృద్ధిని తెలిపారని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే తనయుడు పార్టీ రాష్ట్ర యువనాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి( బంటి) తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు చీరాల రమేష్ , కాట్రోత్ బహదూర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య గ, ఎంపీపీ జార్టోత్ నర్మదా లచ్చిరాం , పిఏసిఎస్ చైర్మన్ బుస్సు పుల్లారెడ్డి వైస్ చైర్మన్ భద్రమోని యాదయ్య , నాయకులు దండిత్కర్ రవి, సికిందర్ రెడ్డి, బద్రీనాథ్ ఆంబోతు ప్రవీణ్ బిక్షపతి జంబలకిషన్ రెడ్డి, మొగిలి వెంకటేష్ చిదం జంగయ్య. శ్రీరాములు అమరేందర్ రెడ్డి. సర్పంచులు బొడ్డు నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి. బాలరాజ్ రఘు, గోసుల జంగయ్య యాదవ్, పంది అండలు వెంకటేష్, జగన్ రెడ్డి ఎంపీటీసీ సుకన్య శేఖర్ రెడ్డి అనిత వెంకటేష్ గౌడ్ ఏఎంసీ డైరెక్టర్ జానీ పాషా నారి యాదయ్య, మొగిలి పావని, వెంకటేష్ , మహేందర్ యాదవ్, ప్రభాకర్ అమరేందర్ రెడ్డి, ప్రశాంత్ యాదవ్ శాఖ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ చంద్రమ్మ, వాడు మెంబర్లు కావ్య ,యాదగిరి గౌడ్ నాయకులు వెంకట్ రెడ్డి,ఎడమ జంగారెడ్డి, సక్రు నాయక్, నాగేష్ ,విజయ్, లింగం, సుధాకర్, రాజు, సుభాష్, యాదయ్య, జంగయ్య, ప్రతాపరెడ్డి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా మత్స్య గిరేంద్రుని కళ్యాణం



శంకరపట్నం ఫిబ్రవరి 01 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు మత్యగిరీంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ మల్హల్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కరీంనగర్ జెడ్పీ చైర్ పర్సన్ కనమల్ల విజయ, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై స్వామి వారికి తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, ఎమ్మార్వో గూడూరి శ్రీనివాస్,ఎంపీపీ ఉమ్మెంతల సరోజన, జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్, ఆలయ డైరెక్టర్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మన ఊరు మన బడితో సర్కారు బడులకు మహార్దశ

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 1 ఫిబ్రవరి ప్రజాపాలన : మన ఊరు మనబడి తో సర్కారు బడులకు మహార్దశ పట్టనుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని చాంద్రాయన్ పల్లి, అమ్రాది కుర్దు గ్రామాలలో గ్రామ సర్పంచులు పెద్దోళ్ళ అంజయ్య, సునీత మల్లేశంల అధ్వర్యంలో ఎంపిపి దబ్బని వసంత వెంకట్ అధ్యక్షతనమండల పరిషత్ పాఠశాలల్లో నూతనంగా నిర్మించిన మౌలిక వసతులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్కారు బడులను సంరక్షించుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం నూతన విధానం తీసుకొచ్చిందన్నారు. బడులను బాగు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తుందన్నారు.

గ్రామ పంచయతీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి :
అమ్రాదికుర్ద గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మోమిన్ పెట్ పిఏసిఎస్ చైర్మన్ బండ విష్ణు వర్ధన్ రెడ్డి మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు ప్రభుత్వం అవసరమైన తోడ్పాటు: హోం మంత్రి మహమూద్ అలీ





మేడిపల్లి, ఫిబ్రవరి 1 (ప్రజాపాలన ప్రతినిధి ):పోలీసు శాఖ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమవంతు ప్రోత్సాహం ఎల్లపుడూ ఉంటుందని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. ఉప్పల్లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నూతన భవన సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హోం మంత్రి మహమూద్ అలీ పాల్గొని ప్రారంభించారు. అనంతరం హోం మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ పోలీసు శాఖ తమ బాధ్య తలను సక్రమంగా నిర్వహించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమవంతు సహకారం, ప్రోత్సాహం ఎల్లప్పుడూ అందిస్తూనే ఉందని తెలిపారు. ఎన్నో నూతన పోలీస్ స్టేషన్ భవనాలు మరియు ఇతర సౌకర్యాలు కల్పించడానికి తగిన తోడ్పాటు అందిస్తోందని పేర్కొన్నారు. సిసిటివిల నిర్వహణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్ర స్థానంలో ఉందని, నేర దర్యాప్తులో, నేర నియంత్రణలో సిసిటివిలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయన్నారు. పోలీసు శాఖ రాత్రి పగలు తమ విధులను అలుపెరగకుండా నిర్వహించడం వల్లే రాష్ట్రం ప్రశాంతంగా ఉందని అభినందించారు. రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి శ్రీ మల్లారెడ్డి మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ సక్రమంగా పనిచేయడం వల్లే రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని, వారికి అవసరమైన అన్ని రకాల తోడ్పాటును రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. హైదరాబాదు నగరంలో ట్రాఫిక్ సమస్య లేకపోవడం వల్లే సాఫ్ట్ వేర్ రంగం అభివృద్ధి చెందింది అన్నారు.తెలంగాణ డీజీపీ అంజని కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతల నిర్వహణలో పోలీసులు నిబద్ధతతో పని చేస్తున్నారని, పోలీసు శాఖలోని పలు విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ రాష్ట్రాన్ని ప్రశాంతంగా ఉంచుతున్నాయని పేర్కొన్నారు. రాచకొండ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ మాట్లాడుతూ విస్తీర్ణప రంగా దేశంలోనే అతి పెద్దదైన రాచకొండ కమిషనరేట్ నేర నియంత్రణలో కూడా అగ్ర స్థానంలో ఉందని, సిసిటివిల నిర్వహణ ద్వారా నేర దర్యాప్తు అతి త్వరగా సాధ్యం అవుతోందని పేర్కొన్నారు. రాచకొండ పరిధిలో నగరంలోని పారిశ్రామిక ప్రాంతాలతో పాటు, సమీప జిల్లాల గ్రామీణ ప్రాంతాలు కూడా కలిసి ఉన్నాయని, అయినా పోలీసులు రాత్రి పగలు నిబద్ధతతో పనిచేస్తూ నేర శాతం అదుపులో ఉంచుతూ శాంతి భద్రతలు కాపాడుతున్నారని పేర్కొన్నారు. రాచకొండ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలూ కృషి చేస్తామని తెలిపారు. ఉప్పల్ ట్రాఫిక్ పోలిస్ స్టేషన్ నూతన భవన సముదాయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన హోం మంత్రి, రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి, డీజీపి గారికి మరియు ఇతర గౌరవ అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత, తెలంగాణ పోలీస్ హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, డీసీపీ–1 ట్రాఫిక్ అభిషేక్ మహంతి ఐ.పి.ఎస్, డీసీపీ–2 ట్రాఫిక్ శ్రీనివాస్, డీసీపీ మల్కాజ్ గిరి జానకి ధరావత్ ఐ.పి.ఎస్, డీసీపీ ఎల్బి నగర్ సాయి శ్రీ, డీసీపీ అడ్మిన్ ఇందిర, అదనపు డీసీపీ అడ్మిన్ నర్మద, అదనపు డీసీపీ షమీర్, అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసిపిలు మరియు ఇతర రాచకొండ అధికారులు పాల్గొన్నారు.

## సంఘం లక్ష్మీబాయి పాఠశాలకు చార్జింగ్ మైక్ సెట్ విరాళం




వికారాబాద్ బ్యూరో 1 ఫిబ్రవరి ప్రజా పాలన : వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాలకు చార్జింగ్ మైక్ సెట్ విరాళంగా అందజేశామని బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ నవీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిదాసు పల్లి పిఏసిఎస్ డైరెక్టర్ గొల్ల రాఘవేందర్ సూచన మేరకు చార్జింగ్ మైక్ సెట్ ను సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాలకు అందజేశామని వివరించారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు చెప్పే సూచనలను సరిగ్గా వినిపించేందుకు మైక్ సెట్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాల సూచనలను ప్రతి విద్యార్థికి చేరే విధంగా మైక్ సెట్ ఎంతగానో ఉపయోగంలోకి వస్తుందని చెప్పారు.

## మన ఊరు - మన బడి పాఠశాలల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య: జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి




మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 1, ప్రజాపాలన :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో అన్ని రకాల వసతులతో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని ఫిల్టర్ బెడ్ ఏరియాలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీతో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు – మన బడి కార్యక్రమం మొదటి విడతలో భాగంగా జిల్లాలో 248 పాఠశాలలను ఎంపిక చేసిన ఆ పాఠశాలల్లో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఈ క్రమంలో అన్ని పనులు పూర్తి అయిన ఫిల్టరె బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించడం జరిగిదని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు ఇష్టంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆ దిశగా ఆంగ్ల మాధ్యమంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని వసతులతో నాణ్యమైన విద్య అందించేందుకు మన ఊరు – మన బడి కార్యక్రమం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ద్వారా రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి చదువుకునేందుకు ప్రభుత్వం కార్యచరణ అమలు చేస్తుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయి సౌకర్యాలతో అభివృద్ధి చేసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో వంటశాల, భోజనశాల, ప్రహారీగోడ, మూత్రశాలలు, త్రాగునీరు, సౌకర్యవంతమైన గదులు, బెంచీలు, లైట్లు, ఫ్యాన్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించడం జరిగిందని, విద్యార్థులు తాము ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నాము అని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రభుత్వ బడులలో చదువుకుంటున్నారు అని గర్వంగా చెప్పుకునేలా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, మున్సిపల్‌కమీషనర్ రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## హిందుస్థాన్ బయో సైన్సెస్ లిమిటెడ్

ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఇండియా, ఫోన్: 040-23555161, 23555181, ఫ్యాక్స్: 040-40205171,
వెబ్‌సైట్: www.hindustanbiosciences.in, ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com, CIN: L26942TG1991PLC013564

31 డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసిక కాలానికి ఆడిట్ కాని ఫలితాల వివరణ పట్టిక

(రూ. లక్షలలో)

| క్ర సం. | వివరములు | ముగిసిన మూడు నెలలు 31.12.2022 (ఆడిట్ కానిది) | ముగిసిన మూడు నెలలు 30.09.2022 (ఆడిట్ కానిది) | ముగిసిన మూడు నెలలు 31.12.2021 (ఆడిట్ కానిది) | ముగిసిన తొమ్మిది నెలలు 31.12.2022 (ఆడిట్ కానిది) | ముగిసిన తొమ్మిది నెలలు 31.12.2021 (ఆడిట్ కానిది) | ముగిసిన సం॥ 31.03.2022 (ఆడిట్ చేసినది) |
|---|---|---|---|---|---|---|---|
| 1. | వ్యాపార పనులు జరిపి పొందిన ఆదాయము | | | | | | |
| | ఎ) వ్యాపార పనులు జరిపి పొందిన ఆదాయము | 31.81 | - | 23.96 | 58.95 | 43.38 | 43.06 |
| | బి) ఇతర ఆదాయము | 0 | - | - | - | 5.24 | - |
| | మొత్తం ఆదాయము (1) | 31.81 | - | 23.96 | 58.95 | 48.62 | 43.06 |
| 2. | ఖర్చులు | | | | | | |
| | ఎ) వినియోగించిన మెటీరియల్ వ్యయం | - | - | - | - | - | |
| | బి) స్టాక్ - ఇన్- ట్రేడ్‌లో కొనుగోలు | 18.29 | - | 15.90 | 36.58 | 28.93 | 23.69 |
| | సి) పూర్తి అయిన వస్తువుల జాబితాలో మార్పులు, స్టాక్ ఇన్ వర్తకం మరియు కార్యక్రమంలో మార్పులు | - | - | - | | - | - |
| | డి) ఉద్యోగుల మేలుకై చేసిన ఖర్చులు | 5.96 | 6.12 | 5.93 | 18.01 | 18.11 | 24.05 |
| | ఇ) ఫైనాన్స్ ఖర్చులు | 0.11 | 0.06 | 0.13 | 0.20 | 0.28 | 0.50 |
| | ఎఫ్) అమ్మకాలకై చేసిన ఖర్చులు | 0.57 | - | 0.38 | 0.90 | 0.61 | 0.61 |
| | జి) తరుగుదల మరియు అమార్టైజేషన్ ఖర్చులు | 0.11 | 0.11 | 0.08 | 0.32 | 0.24 | 0.34 |
| | హెచ్) ఇతర ఖర్చులు | 2.01 | 1.20 | 1.74 | 8.18 | 13.72 | 45.32 |
| | మొత్తం ఖర్చులు (2) | 27.05 | 7.49 | 24.16 | 64.19 | 61.89 | 94.51 |
| 3. | అసమాన్య మరియు అసాధారణ ఐటంలకు మరియు పన్నుకు ముందు లాభం / (నష్టం) మరియు పన్ను (1-2) | 4.76 | (7.49) | (0.20) | (5.24) | (13.27) | (51.45) |
| 4. | అసాధారణ అంశాలు | - | - | - | - | - | - |
| 5. | లాభం / (నష్టం) పన్ను ముందర (3-4) | 4.76 | (7.49) | (0.20) | (5.24) | (13.27) | (51.45) |
| 6. | పన్ను ఖర్చులు | | | | | | |
| | ఎ. ప్రస్తుత పన్నులు | - | - | - | - | - | - |
| | బి. గత సంవత్సరం పన్నులు | - | - | - | - | 0.03 | 0.03 |
| | బి. వాయిదా వేసిన పన్నులు | - | - | - | - | - | 0.34 |
| 7. | సామాన్య కార్యకలాపాల ద్వారా పొందిన లాభాలు /(నష్టాలు) (5-6) | 4.76 | (7.49) | (0.20) | (5.24) | (13.24) | (51.76) |
| 8. | లాభం /(నష్టం) కార్యకలాపాలు నిలిపివేయబడిన వాటికి | - | - | - | - | - | - |
| 9. | నిలిపివేయబడిన కార్యకలాపాల పన్ను ఖర్చులు | - | - | - | - | - | - |
| 10. | నిలిపివేయబడిన కార్యకలాపాల ద్వారా లాభం / నష్టం (8-9) | - | - | - | - | - | - |
| 11. | ఆ సమయంలో లాభం / (నష్టం) (7+10) | 4.76 | (7.49) | (0.20) | (5.24) | (13.24) | (51.76) |
| 12. | ఇతర సమగ్ర ఆదాయం | | | | | | |
| | ఎ) 1) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించబడని అంశాలు | - | - | - | - | - | - |
| | 2) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించని వస్తువులకు సంబంధించిన ఆదాయపు పన్ను | - | - | - | - | - | - |
| | బి) 1) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించబడిన అంశాలు | - | - | - | - | - | - |
| | 2) లాభం లేదా నష్టానికి తిరిగి వర్గీకరించబడిన వస్తువులకు సంబంధించిన ఆదాయపు పన్ను | - | - | - | - | - | - |
| 13 | కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (11+12) (కాలానికి లాభం (నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం కలిగి ఉంటుంది) | 4.76 | (7.49) | (0.20) | (5.24) | (13.24) | (51.76) |
| 14 | పెయిడ్ అప్ ఈక్విటీ కాపిటల్ (ప్రతి వాటా యొక్క ఫేస్ వ్యాల్యు రూ. 10/-) | 1,025.08 | 1,025.08 | 1,025.08 | 1,025.08 | 1,025.08 | 1,025.08 |
| 15 | ఇంతకుముందర అకౌంటింగ్ సంవత్సరపు బాలెన్స్ షీట్‌ను అనుసరించి మళ్ళీ విలువ కట్టిన నిల్వలను మినహాయించగా ఉన్నటువంటి నిల్వలు | | | | | | (946.37) |
| 16 | వాటా ఒక్కింటికి పొందిన ఆర్జనలు | | | | | | |
| | ఎ. బేసిక్ | 0.05 | (0.07) | (0.00) | (0.05) | (0.13) | (0.50) |
| | బి. డైల్యూటెడ్ | 0.05 | (0.07) | (0.00) | (0.05) | (0.13) | (0.50) |
| 17 | ఆపరేషన్లు నిలిపివేయడానికి ఈక్విటీ వాటాకి ఆదాయాలు | | | | | | |
| | ఎ. బేసిక్ | - | - | - | - | - | - |
| | బి. డైల్యూటెడ్ | - | - | - | - | - | - |
| 18. | ఆపరేషన్లు నిరంతరంగా కొనసాగడానికి మరియు నిలిపివేయడానికి ఈక్విటీ వాటాకి ఆదాయాలు | | | | | | |
| | ఎ. బేసిక్ | 0.05 | (0.07) | (0.00) | (0.05) | (0.13) | (0.50) |
| | బి. డైల్యూటెడ్ | 0.05 | (0.07) | (0.00) | (0.05) | (0.13) | (0.50) |

గమనిక:
1. ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితాలు 31.01.2023న జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో వారిచే పరిగణనలోనికి తీసుకొనబడినవి.
2. గత సంవత్సరపు అంకెలు అవసరమైన చోట రీగ్రూప్ చేయబడినవి.

హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ తరపున
సం/- వెంకట రామ మోహన్ రాజు జంపన
మేనేజింగ్ డైరెక్టర్
(DIN:00060800)

ప్రదేశం: హైదరాబాద్
తేది :31-01-2023

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

గురువారం 02, ఫిబ్రవరి 2023

# గూడెం'తో గోడు తీరదు, శ్రీరాంసాగర్ నీళ్ళివ్వండి!

గూడెంసత్యనారాయణ స్వామి ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ జూల్కై 5, 2015న ప్రారంభించారు. కడెం చివరి ఆయకట్టు అయిన దండేపెల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలోని 30వేల ఎకరాలకు నీరు అందించడం గూడెం ఎత్తిపోతల పథకం ఉద్దేశం. ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు కనీసం 30సార్లు ఇది విఫలమైంది. పైపులు పేలిపోవడం, నీళ్లు లీక్ కావడం, మోటార్లు కాలిపోవడమో ట్రిప్ కావడమో, విద్యుత్ వ్యవస్థలు దెబ్బతినడం, చార్జర్ కార్డ్స్ చెడిపోవడం, బేరింగ్‌లు పోవడం, బాటరీ చార్జింగ్ వైఫల్యం.... ఇలా ఎన్నో రూపాలలో సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి, ఆ 30 వేల ఎకరాల పంటలూ ఎండుతూనే ఉన్నాయి. ఈ యాసంగి పంట నాట్లకు నీళ్లిచ్చే క్రమంలో ఈ జనవరి 2–20 తేదీల మధ్య కేవలం 18 రోజులలో పదిసార్లు ఎత్తిపోత విఫలమైంది. తొమ్మిదిసార్లు మరమత్తు చేసి మళ్లీ ప్రారంభించారు. పదోసారి, 20వ తేదీన, పైపులు 350మీ., 800మీ. వద్ద మళ్లీ పగిలిపోయాయి. నాణ్యతా లోపం వల్ల గూడెం సత్యనారాయణస్వామి ఎత్తిపోతల పథకం ఎలాంటి ప్రయోజనాన్నీ అందించలేకపోతున్నది. యుద్ధ ప్రాతిపదికన 70టియంసీల నీరు ఉన్న శ్రీరాంసాగర్ నుంచి నీటిని ఇచ్చి హాజిపూర్, లక్షెట్టిపేట, దండేపెల్లి మండలాల 30 వేల ఎకరాల ఆయకట్టును ఆదుకోవాలి. గూడెం ఎత్తిపోతల మొత్తం ఖర్చు రూ.128 కోట్లు. నిర్మాణంలో ఇంజనీరింగ్ నియమాలను, ప్రమాణాలను తుంగలో తొక్కారు. డీపీఆర్ లేకుండా ఆగమాగం నిర్మించారు. అప్రోచ్ ఛానల్ నిర్మాణమే చేయలేదు. గూడెం పంప్‌హౌస్ గోదావరిలోనే నిర్మించారు. పంప్‌లన్నీ నది వరద తాకిడికి అతిదగ్గరగా నిర్మించారు. గోదావరి నుంచి కడెం ప్రధాన కాలువ ఉన్న 11 కిలోమీటర్ల దూరంలో మైల్డ్ స్టీల్ పైప్‌లైను (ఎంఎస్‌పి) వేయకుండా, గ్లాస్ రీఎన్‌ఫోర్స్‌డ్ పైప్‌ల్కైను (జిఆర్‌పి) వేసారు. ఇది ఇంజనీరింగ్ నిబంధనలకు, ప్రమాణాలకు విరుద్ధం. జిఆర్‌పి ప్లాస్టిక్ నార పైపులు ఎక్కువ నీటి, గాలి ఒత్తిడిని తట్టుకోలేవు. మన్నిక తక్కువ. ఏడున్నరేళ్లలో 30 సార్లు లిఫ్టు స్తంభిస్తే అందులో ఎక్కువసార్లు పైపులు పగిలి ఆగిపోవటమే ప్రధాన కారణం. గూడెం జిఆర్‌పి పైప్‌ల్కైన్‌కు రూ.76 కోట్లయ్యింది, ఇనుప పైప్ లైను వేసివుంటే రూ.80 కోట్లయ్యేది. దృఢమైన, మన్నికైన ఇనుప పైపులు వేయడానికి బదులు నాసిరకం జిఆర్‌పి పైపులు వేసి నాలుగు కోట్లు మిగిల్చాం అన్నారు. ప్లాస్టిక్ నార పైపుల కొనుగోలులో ఆమ్యామ్యాల విలువెంతో తెలియదు. ఇప్పుడు 11 కి.మీ. కాలువ పైపుల్కైను పూర్తిగా తొలగించి కొత్త ల్కైను నిర్మిస్తే గానీ పంటలకు నీరు రాదు. నాటి నాలుగు కోట్ల పొదుపువల్ల, నేడు వంద కోట్ల ఖర్చు దాటవచ్చు. అప్రోచ్ ఛానల్ నిర్మించకపోవడం వల్ల జరిగిన నష్టం కూడా చాలా ఎక్కువ. అప్రోచ్ ఛానల్ అంటే ఎప్పుడూ నీరు లభించే నది కేంద్ర ప్రాంతం నుంచి వరద తాకిడికి గురికానంత దూరంలో పంప్‌హౌస్ వరకు కాలువ నిర్మిస్తారు. ఇది విధిగా పాటించాల్సిన నియమం. నదీ వరద ఉధృతిని బట్టి అప్రోచ్ ఛానల్ 500మీటర్ల నుంచి ఒక కిలో మీటరు లోపు ఉంటుంది. నది వరద ఎంత వచ్చినా పంపులకు ఎలాంటి ప్రమాదం రానంత దూరం వరకు కాలువ నిర్మించాలి. కాలువ నీటి సామర్థ్యం పంపుల ఎత్తిపోతకు మించే ఉంటుంది. ఈ అప్రోచ్ ఛానల్ గూడెం పథకంలో నిర్మించనేలేదు. ఇది లేకపోవడం వల్ల గతేడాది జూల్కైలో సంభవించిన గోదావరి వరద ఉధృతికి గూడెం మోటార్లు, విద్యుత్ నియంత్రణ వ్యవస్థ, ప్రహారీ గోడలు ధ్వంసమయ్యాయి. పంప్‌హౌసు పైన 16 మీటర్ల ఎత్తు వరద వచ్చింది. విధ్వంసమైన విద్యుత్ నియంత్రిత వ్యవస్థల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయటానికి, పూర్తిగా దెబ్బతిన్న మోటార్ల, మరమ్మత్తులకు ఆరు నెలలు పట్టింది. ఈ మరమ్మత్తులకు రూ.12 కోట్ల్కైంది. ఆ మోటార్లూ, నియంత్రిత వ్యవస్థలూ ఈ యాసంగిలో ప్రతి రోజూ మొరాయిస్తున్నాయి. అప్రోచ్ ఛానల్ కట్టివుంటే మోటార్లు విద్యుత్ వ్యవస్థలు విఫలమై ఉండేవి కావు. ఇప్పటికైనా అప్రోచ్ ఛానెల్ నిర్మించకపోతే, మళ్లీ వరదలు సంభవించినట్ల్కైతే, గత జూల్కై నెలలోలాగే అవన్నీ ధ్వంసం కావచ్చు. 2015లో ముఖ్యమంత్రి ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఈ ఏడేళ్ల అనుభవంలో గూడెం ఎత్తిపోతల పథకంతో పొలాలకు నీరు అందుతుంది, పంటలు పండుతాయి అనే నమ్మకాన్ని దండేపెల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలోని రైతులు పూర్తిగా కోల్పోయారు. ఒకవేళ మరమత్తు పూర్తి చేసినా, రెండో మోటర్ ప్రారంభించగానే మళ్లీ ఎప్పుడ్కైనా పైప్‌ల్కైన్ పేలిపోయే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. దీని నిర్వహణలో అలసిపోయిన అధికారులు కూడా చేతులెత్తేస్తున్నారు. దాదాపు 70 టియంసీల నీరున్న శ్రీరాంసాగర్ నుంచి కడెం ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టయిన హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపెల్లి మండలాలలోని 30 వేల ఎకరాలకు నీరివ్వాలి. నేడు శ్రీరాంసాగర్‌లో పుష్కలంగా నీరుంది. ఇంతకంటే తక్కువ నీరున్న సందర్భాలలో కడెం చివరి ఆయకట్టు పంటలను కాపాడడానికి ఇటీవలి కాలంలో శ్రీరాంసాగర్ నుంచి నీరిచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయి. సరస్వతి కాలువ ద్వారా కడెం ఆయకట్టుకు నీరందించడంలో సుదీర్ఘ కాలంగా తీవ్ర అన్యాయం వివక్ష జరుగుతుంది. ఈ అన్యాయాన్ని అరికట్టి శ్రీరాంసాగర్ నుండి కడెం ఆయకట్టుకు న్యాయమైన నీటి వాటా కేటాయించాలి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అద్భుతమైన గ్రావిటీ అవకాశాలెన్నో ఉన్నాయి. సహస్రకుండ్ పెన్‌గంగ నుంచి వార్ధా నది వరకు, వార్ధా వైన్ ఇరు నదుల సంగమంతో తుమ్మిడిహెట్టి నుంచి ప్రాణహిత కాళేశ్వరం వరకు, గోదావరి బాసర ఎగువ నుంచి కాళేశ్వరం వరకు నీరు శరవేగంతో పల్లం వైపు పరిగెడుతుంది. ఇలాంటి చోట ఎత్తిపోతలు ఎందుకు? కుప్టి, పొచ్చెర మరిన్ని నదుల నీళ్లు గాయిత్రి కుంటాల జలపాతాల్కై కుంటాల కడెం ప్రాజెక్టు మీదుగా గూడెం గోదావరి నుంచి కాళేశ్వరం వరకు ఎవరెస్టు శిఖరం లాంటి భారీ విద్యుత్తును సృష్టించే కీలక జలపాత గ్రావిటీ ఉంది. కుంటాల ఎగువన కుప్టికి ఇరువైపుల రెండు సయాద్రి పర్వతశ్రేణులను చీలుస్తూ కుప్టి నది అనేక ఉప నదులను ఉప జలపాతాలను కలుపుకొని కుంటాలో జలపాతమై కడెం గూడెం ఎల్లంపెల్లి మీదుగా కాళేశ్వరంలో దూకుతాయి. కుప్టి పర్వత శిఖరాల ఎత్తు 1490 అడుగులు. కడెం పూర్తి నీటి మట్టపు ఎత్తు 700 అడుగులు. కడెం కుంటాల మధ్య 700 అడుగుల వాలుంది. కడెం కాళేశ్వరాల మధ్య 400 అడుగల వాలుంది. గ్రావిటీ కాలువ ఉంది. ఇన్ని వందల అడుగుల పల్లమెరుగు సహజ సిద్ధ దిగుడు వాలున్నప్పుడు, నీటికి ఒక జలపాతపు పరుగున్న ఈ గమ్యంలో, ఈ అధ్వాన్నమైన గూడెం ఎత్తిపోతలు, సీఎం మంజూరు చేసిన చెన్నూర్ ఎత్తిపోతలు.. ఏ లిఫ్టుల్కైనా ఎందుకు?

# రష్యా చమురు దిగుమతి అసలు మతలబు ఇదా!



ఆంక్షలకు ముందు అమెరికా కంపెనీలు రష్యాలో ముడిచమురు నుంచి ఉత్పత్తి చేసే వర్జిన్ గ్యాస్ ఆయిల్ (విజిఓ)ను దిగుమతి చేసుకొనేవి. ఇప్పుడు భారత్ నుంచి కొనుగోలు చేస్తున్నాయి. రష్యా నుంచి రిలయన్స్, నయారా ఎనర్జీ కంపెనీలు ముడి చమురు దిగుమతి చేసుకొని విజిఓ, ఇతర ఉత్పత్తులుగా మార్చి అమెరికాకు ఎగుమతి చేస్తున్నాయి. 2021 డిసెంబరు నెలతో పోలిస్తే 2022 డిసెంబరులో రష్యా నుంచి దిగుమతి చేసుకున్న ముడి చమురు 33 రెట్లు పెరిగింది. మన దిగుమతుల్లో అగ్రస్థానంలో ఉన్న ఇరాక్‌ను వెనక్కు నెట్టి రష్యా ముందుకు వచ్చింది. డిసెంబరు నెలలో రోజుకు పన్నెండు లక్షల పీపాలను మనం దిగుమతి చేసుకున్నాము. జనవరిలో 17 లక్షలకు పెరిగింది. మన దేశం ఏడాది క్రితం దిగుమతి చేసుకున్న ముడిచమురులో అక్కడి నుంచి వచ్చేది కేవలం 2 శాతమే, అలాంటిది ఇప్పుడు 25 నుంచి 30 శాతానికి చేరింది. ఇరాక్ నుంచి 8.86 లక్షలు, సౌదీ అరేబియా నుంచి 7.48 లక్షల పీపాలు దిగుమతి చేసుకున్నాము. ఉక్రెయిన్‌పై ప్రత్యేక సైనిక చర్యను అమలు చేస్తున్న రష్యాను దెబ్బ తీసేందుకు ప్రకటించిన అనేక ఆంక్షల్లో భాగంగా డిసెంబరు ఐదవ తేదీ నుంచి తాము నిర్ణయించిన పీపా 60 డాలర్ల ధరకు మించి ఎవరూ కొనుగోలు చేయరాదని, తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే వారి మీద కూడా ఆంక్షలు ప్రకటిస్తామని అమెరికా, ఐరోపా సమాఖ్య, జి7 కూటమి, మరికొన్ని దేశాలు ప్రకటించాయి. వాటిని ఆమోదించిన దేశాలకు తాము విక్రయించేది లేదని పుతిన్ ప్రకటించాడు. ఉక్రెయిన్ సంక్షోభానికి ముందు మన దేశం వంద పీపాలు దిగుమతి చేసుకుంటే 60 మధ్యప్రాచ్య దేశాల నుంచి 14 అమెరికా, 12 ఆఫ్రికా, ఐదు లాటిన్ అమెరికా, రెండు పీపాలు రష్యా నుంచి దిగుమతి ఉండేది. పశ్చిమ దేశాలు ప్రకటించిన ఆంక్షలను ఖాతరు చేయరాదని భారత్, చైనా మరికొన్ని దేశాలు నిర్ణయించాయి. ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా తమ ఇంధన భద్రతను తాము చూసుకోవాలని అందుకోసమే రష్యా నుంచి దిగుమతి చేసుకుంటామని కేంద్ర ప్రభుత్వ పెద్దలు ప్రకటించారు. ఇంధన ధరలు అదుపు తప్పకుండా ఉండేందుకే కొనుగోలు అని ఆర్థికవేత్త అశోక్ గులాటీ అన్నారు. రష్యా ప్రతిపాదనను అంగీకరించకపోతే లీటరు పెట్రోలు రూ.150 నుంచి 175కు పెరిగేదని చెప్పారు. ఇక కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్...ప్రధాని రాజనీతిజ్ఞత, ధైర్యం కారణంగానే రష్యా నుంచి కొనుగోళ్లు పెంచినట్లు చెప్పారు. తమ ఆంక్షలను ధిక్కరించినా భారత్ మీద ఎలాంటి ప్రతికూల చర్యలు తీసుకోకూడదని పశ్చిమ దేశాలు నిర్ణయించాయి. దాంతో మన అవసరం వారికి ఉంది కనుకనే అమెరికా దిగివచ్చిందని, ఇదంతా నరేంద్ర మోడీకి ప్రపంచంలో ఉన్న పలుకుబడి, అమెరికా మెడలు వంచే సత్తా కలిగి ఉండటమే అని ప్రచారం చేశారు. దశాబ్దాలుగా సోవియట్, తరువాత రష్యా మనకు మిత్రదేశంగా ఉంది కనుక అనేక మంది నిజమే అని నమ్మారు. తాజాగా వచ్చిన సమాచారం ఇప్పుడు అనేక అనుమానాలను ముందుకు తెస్తున్నది. ముందే చెప్పుకున్నట్లు రికార్డు స్థాయిలో తక్కువ ధరకు కొనుగోలు చేసిన రష్యా చమురుతో వినియోగదారులకు ఒరిగిందేమిటో ఇంతవరకు ఎవరూ చెప్పలేదు. గతేడాది ఏప్రిల్ తరువాత ధరలను తగ్గించిందీ లేదు. దానిని అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రిలయన్స్, నయారా సంస్థలు ఎక్కడా ఒక్క లీటరు పెట్రోలు, డీజిల్ కూడా తక్కువ ధరలకు అమ్మిన జాడలేదు. రష్యా ఇచ్చిన రిబేటు ఎవరి జేబుకు వెళ్లినట్లు ? నిజానికి రష్యా చమురును అమెరికా, ఇతర దేశాలకు అమ్మేందుకే అని, అంబానీకి లాభాలు కట్టబెట్టేందుకే అని ఇప్పుడు అసలు సంగతి వెల్లడైంది. ఆ చమురును ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న అంబానీ, ఇతర ప్రైవేటు చమురుశుద్ధి కర్మాగారాలు దాన్నుంచి ఉత్పత్తి చేసిన వివిధ ఉత్పత్తులను అమెరికా, బ్రిటన్‌కు సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నాయి. ఒక వైపు రష్యా మీద ఆంక్షలు, మరోవైపు అక్కడి నుంచి దిగుమతి చేసుకొని మరో దేశంలో ఉత్పత్తి చేస్తున్న చమురు ఉత్పత్తులను చౌకగా కొనుగోలు చేసి లబ్ధి పొందుతున్న పశ్చిమ దేశాల మోసకారితనం దాస్తే దాగేది కాదు. ఇదంతా నరేంద్రమోడీ సర్కార్‌కు తెలియకుండా జరుగుతుందా? ఆంక్షలకు ముందు అమెరికా కంపెనీలు రష్యాలో ముడిచమురు నుంచి ఉత్పత్తి చేసే వర్జిన్ గ్యాస్ ఆయిల్ (విజిఓ)ను దిగుమతి చేసుకొనేవి. ఇప్పుడు భారత్ నుంచి కొనుగోలు చేస్తున్నాయి. రష్యా నుంచి రిలయన్స్, నయారా ఎనర్జీ కంపెనీలు ముడి చమురు దిగుమతి చేసుకొని విజిఓ, ఇతర ఉత్పత్తులుగా మార్చి అమెరికాకు ఎగుమతి చేస్తున్నాయి. ప్రస్తుతం రోజుకు మన దేశం 17 లక్షల పీపాలు కొనుగోలు చేస్తుండగా దానిలో ఒక్క రిలయన్స్ కంపెనీ రోజుకు ఆరు లక్షల పీపాలు దిగుమతి చేసుకుంటోంది. దాని చమురు శుద్ధి సామర్థ్యంలో ఇది సగం. నయారా ఎనర్జీ ఇటీవల దాదాపుగా రష్యన్ చమురునే శుద్ధి చేస్తోంది. భారత్‌కు పీపాకు పది డాలర్ల చొప్పున తక్కువ ధరకు ఇస్తున్నందున ఇక్కడి చమురుశుద్ధి కంపెనీలకు ఒక ట్యాంకరుకు కోటి డాలర్ల మేరకు లాభం వస్తున్నదని, ప్రస్తుతం భారత రేవులకు వచ్చినవి లేదా దారిలో ఉన్నవిగానీ 68 ట్యాంకర్లు ఉన్నట్లు కెప్లర్ సంస్థలో ముడిచమురు విశ్లేషకుడిగా ఉన్న విక్టర్ కాటోనా వెల్లడించాడు. డిసెంబరు నెల సమాచారాన్ని చూసినపుడు విజిఓ ఎక్కువగా అమెరికా, తరువాత ఐక్య అరబ్ ఎమిరేట్స్, సింగపూర్ వెళ్లినట్లు కాటోనా చెప్పాడు. మన దేశం నుంచి అమెరికా ఒక్కటే కాదు, రష్యా మీద కాలు దువ్వుతున్న బ్రిటన్ కూడా దొడ్డిదారిన కొనుగోలు చేస్తున్నట్లు కెప్లర్ సమాచారం వెల్లడించింది. అమెరికా, బ్రిటన్ తదితర దేశాలు తమ చమురు ఉత్పత్తులను కొనుగోలు చేసి తమకు డాలర్లను సమకూర్చుతున్నందున, మన దేశం ద్వారా లబ్ధి కలుగుతున్నది కనుక రష్యా ఎలాంటి అభ్యంతరాలు పెట్టటం లేదు, మనం ఎంత కోరితే అంత పంపుతున్నది. ఈ పరిణామం రష్యా చమురు కొనుగోలు నిలిపివేసిన ఐరోపా దేశాలు–అమెరికా మధ్య విబేధాలను కలిగిస్తే అదీ పుతిన్‌కు లాభమే కనుక చూసీ చూడనట్లు ఉన్నాడని అనుకోవాలి. ఐరోపాలో ప్రస్తుతం పెట్రోలు, డీజిలు ధరలు భారీ ఎత్తున పెరిగాయి. ముడి చమురు ఎక్కడిదైనా మన దేశం తక్కువ ధరలకు ఎగుమతి చేస్తే తీసుకొనేందుకు వాటికి అభ్యంతరం లేదు. గతంలో కూడా కొంత మేర దిగుమతి చేసుకున్నందున ఇప్పుడు ఇంకా పెంచుకుంటున్నాయి. బ్రిటన్ నిబంధనలు కూడా ఈ దిగుమతులకు అవకాశం కలిగిస్తున్నాయి. పశ్చిమ దేశాల తరఫున రష్యాతో తలపడుతున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీ దీని గురించి తెలిసినా పైకి చెప్పుకోలేని స్థితి. జెలన్‌స్కీ సలహాదారు ఒలెగ్ ఉస్తెంకో మాట్లాడుతూ ఆంక్షలు విధించిన దేశాల బలహీనతలను ఈ కంపెనీలు సొమ్ము చేసుకుంటున్నట్లు వాపోయాడు. "తమ సరిహద్దుల పొడవునా నెత్తుటి ఇంధనాన్ని పారించటం ద్వారా ఉక్రెయిన్‌కు ఇస్తున్న మద్దతును నీరుగార్చే నిబంధనలను బ్రిటన్ సరిచేసుకోవాలి. ఆ కంపెనీలు శుద్ధి చేస్తున్న ప్రతి ఐదు పీపాల్లో ఒకటి రష్యాదే, అవి ఉత్పత్తి చేస్తున్న దానిలో పెద్ద మొత్తం డీజిలు రష్యా ముడిచమురు నుంచే" అన్నాడు. ఉక్రెయిన్ సంక్షోభం ప్రారంభమైన తరువాత జామ్‌నగర్ లోని రిలయన్స్ కర్మాగారం నుంచి బ్రిటన్ 2022లో కోటి పీపాల డీజిల్, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. ఈ మొత్తం 2021తో పోల్చితే రెండున్నర రెట్లు ఎక్కువ అని కెప్లర్ సమాచారం తెలిపింది. ఒక్క అమెరికా, బ్రిటన్ మాత్రమే దొడ్డిదారిన డీజిల్, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకోవటం లేదు. పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలలో ఎల్ఎన్‌జి లేకపోవటంతో ఐరోపా దేశాలు భారీ ఎత్తున రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. 2021 ఆగస్టుతో పోల్చితే 2022 ఆగస్టులో 41 శాతం ఎల్ఎన్‌జి దిగుమతి పెరిగింది. లేనట్లయితే ఇంధన ధరలు ఇంకా పెరిగి ఉండేవని లండన్ లోని ఒక సంస్థ పేర్కొన్నది. ఫిబ్రవరి ఐదు నుంచి మరిన్ని ఆంక్షలు అమల్లోకి రానున్నందున అప్పుడేం జరుగుతుందో చూడాల్సి ఉంది. ఒకవైపు రష్యాను నిలువరించే ఎత్తుగడలో భాగంగా ఉక్రెయిన్‌ను శిఖండిగా నిలిపిన ఐరోపా దేశాలు ఊహించని పరిణామాలను ఎదుర్కొంటున్నాయి. ఆ సంక్షోభం ఎప్పుడు ముగుస్తుందో తెలియదు. ఇంధన కొరత కారణంగా పెట్టుబడులను ఆకర్షించటంలో జర్మనీ వెనుకబడిందని జర్మన్ దినపత్రిక ఒకటి తెలిపింది. జర్మనీ పరిశోధనా సంస్థ జె రూపొందించిన సూచికల ప్రకారం 21 దేశాలలో జర్మనీ 18వ స్థానంలో ఉంది. గతంతో పోలిస్తే నాలుగు స్థానాలు దిగజారింది. ప్రభుత్వం 200 బిలియన్ యూరోల సబ్సిడీ ప్రకటన, 2024 వరకు గ్యాస్ ధరల అదుపు వంటి పథకాలను ప్రకటించినప్పటికీ ఇంధన ధరలు తక్కువగా ఉన్న అమెరికా, ఆసియా దేశాలకు జర్మనీ వ్యాపారులు వలస పోతున్నారు. గడచిన నాలుగు సంవత్సరాల సగటుతో పోల్చితే 2022లో జర్మనీలో 14 శాతం గ్యాస్ వినియోగం తగ్గింది. పారిశ్రామిక డిమాండ్ 15 శాతం పడిపోయింది. గతంలో వెనిజులాను సాధించేందుకు విధించిన ఆంక్షలను తన అవసరాల కోసం అమెరికా ఎత్తివేసింది. ఇప్పుడు రష్యా నుంచి మన దేశం దిగుమతి చేసుకున్న చమురును శుద్ధి చేసిన తరువాత దొడ్డి దారిన దిగుమతి చేసుకుంటోంది. ఆ విధంగా మోడీ ప్రభుత్వం అమెరికా సేవలో తరిస్తున్నదన్నమాట !

# సిద్దేశ్వరం చేదు నిజాలు!

క్షామ పీడిత ప్రాంతమైన రాయలసీమ ప్రజలకు ఎదురవుతున్న దురన్యాయాలు, నీటి కోసం వారు పడుతున్న తపనకు సంబంధించిన ఎన్నో చేదు నిజాలు చరిత్ర పుటల్లో నిక్షిప్తమై ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం సిద్దేశ్వరం వద్ద కృష్ణా నదిపై రెండు రాష్ట్రాల మధ్య తీగల వంతెన నిర్మించాలని నిశ్చయించిన తర్వాత రాయలసీమలో అలుగు డిమాండ్ స్థానంలో రోడ్డు కం బ్యారేజీ నిర్మాణం చేపట్టాలని ఆందోళన మొదలైంది. ఇందులో భాగంగా జనవరి 28వ తేదీ పెద్ద ఎత్తున రైతులు సిద్దేశ్వరం యాత్ర చేపట్టి బల ప్రదర్శన విజయవంతం చేశారు. సీమ రైతులు కూడా ఇటీవల కాలంలో రోడెక్కి చరితార్థులైనారు. రాయలసీమ దుస్థితి పూర్వాపరాల్లోనికి వెళ్లితే– అవిభక్త మద్రాసు రాష్ట్రంలో కృష్ణ పెన్నార్ ప్రాజెక్టు ప్రతిపాదించబడింది. తమిళనాడుకు కృష్ణ జలాలు తరలిపోతాయన్న ఆందోళన, పైగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలనే డిమాండ్ల మధ్య ఈ ప్రతిపాదన విరమింపబడింది. అయితే ఈ ప్రతిపాదన విరమణతో గొంతెండిపోతున్న రాయలసీమకు జరిగిన అపకారం వాస్తవమే గానీ, అది అమలు జరిగివుంటే తమిళనాడు దోచుకునే కృష్ణ జలాలతో తదుపరి రోజుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ (ప్రస్తుత తెలంగాణతో సహా) రైతుల పరిస్థితి ఇప్పటి రాయలసీమ కన్నా అధ్వాన్నంగా ఉండేది. అంతిమంగా దశాబ్దాలుగా గొంతెండిపోతున్న రాయలసీమకు తొలి మెట్టుగా సరిదిద్దలేని అపార నష్టం వాటిల్లింది. తదుపరి దశలో 1962లో శ్రీశైలం జలాశయం జల విద్యుదుత్పత్తి ప్రాజెక్టుగా ప్రతిపాదన వచ్చినపుడు సిద్దేశ్వరం వద్ద బహుళార్ధ సాధక ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలనే డిమాండ్ ప్రబలంగా తెర మీదకు వచ్చింది. అదే జరిగి ఉంటే కృష్ణ పెన్నార్ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో సాగుకు వచ్చే మొత్తం ఆయకట్టుకు పుష్కలంగా నీరు అందేది. తదుపరి నియమింపబడిన బచావత్ ట్రిబ్యునల్ ఆమోద ముద్ర పడేది. ఈ రోజు నీళ్ల కోసం దేహీ అనాల్సిన పరిస్థితి సీమ ప్రజలకు తప్పేది. కాని అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించలేకపోయారు. అప్పటికే ముఖ్యమంత్రిగా ఉండి రాజీనామా చేసి మధ్యలో దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రి పదవిలో ఉండి తప్పుకోవడం తిరిగి నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నేపథ్యంలో శ్రీశైలం జలాశయం కేవలం జల విద్యుదుత్పత్తి ప్రాజెక్టుగా నిర్మాణం జరిగింది. ఫలితంగా రాయలసీమకు ఎన్నటికీ ఎవరూ సరిదిద్ద లేని నష్టం జరిగింది. శ్రీశైలం జలాశయం జల విద్యుదుత్పత్తి నిర్మాణానికి బదులు సిద్దేశ్వరం వద్ద బహుళార్థ సాధక ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఉంటే రాయలసీమ రైతులకే గాక దక్షిణ తెలంగాణ ప్రాంత రైతులకూ సాగు నీరు అందేది. ఈ రోజు తెలంగాణ ఏపీ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏర్పడిన అంతర్ రాష్ట్ర జల వివాదం ఇంత తీవ్రంగా ఉండేది కాదు. బచావత్ ట్రిబ్యునల్ 1969లో బేసిన్‌లో నిర్మాణంలో లేక ప్రతిపాదనల్లోని పథకాలను ప్రాతిపదికగా తీసుకున్నందున రాయలసీమకు కృష్ణ జలాల వాటాకు తెరపడింది. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు తో రాయలసీమకు శ్రీశైలం జలాశయం నుంచి కేటాయింపులో న్యాయపరంగా అన్ని దారులు మూసుకుపోయాయి. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత రాయలసీమకు హామీ ఇచ్చిన న్యాయ రాజధాని, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణ రెండూ తుదకు ఏమీ కాకుండా మిగిలిపోయాయి. మజ్జిగకు గతి లేకపోతే పెరుగును కోరిన చందంగా కృష్ణ యాజమాన్య బోర్డు కార్యాలయం ఏర్పాటు చేజారిపోయింది. 2019 ఎన్నికల తర్వాత కేసీఆర్, జగన్మోహన్ రెడ్డి 'అలాయ్ బలాయ్' ఆడిన కాలంలోనైనా పరస్పర అంగీకారంతో సిద్దేశ్వరం అలుగు చేపట్టి ఉండవచ్చు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ప్రాధాన్యతలు వేరుగా ఉండటంతో ఆ ఆఖరు అవకాశాన్ని సీమ కోల్పోయింది. ఇప్పుడు సీమ రైతుల ఆందోళన అడవిని కాచిన వెన్నెలాతోంది. ముందుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రధానమంత్రి మోదీని ఒప్పించి తీగల వంతెన నిర్మాణం పనులను తాత్కాలికంగానైనా నిలుపుదల చేయించాలి. మరీ దుర్మార్గమేమంటే– మూడు జిల్లాల్లో ఇంత అలజడి సాగుతున్నా ఒక్క ప్రజాప్రతినిధి కూడా స్పందించలేదు. ఎన్నికలు ముంచుకొస్తున్న దశలో ముఖ్యమంత్రిని కలసి విన్నవించిన దాఖలా లేదు.

## సీసీ టీవీల నిర్వహణలో తెలంగాణ అగ్రస్థానం : హోం మంత్రి మహమూద్ అలీ



హైదరాబాద్ : రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు . ప్రభుత్వ సహకారంతో సీసీ టీవీల ఏర్పాటు, నిర్వహణలో తెలంగాణ పోలీసు వ్యవస్థ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. బుధవారం ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నూతన భవన సముదాయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సమర్ధవంతంగా పనిచేస్తుండడం వల్ల రాష్ట్రంలో శాంత భద్రతలు అదుపులో ఉన్నాయని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీఎం కేసీఆర్ నేతృత్వంలో పోలీస్ శాఖకు అధునాతన వాహనాలను సమకూర్చారని , టెక్నాలజీ వ్యవస్థను మరింత బలోపేతం చేశారని కొనియాడారు. సీసీ టీవీల ఏర్పాటుతో నేరాల దర్యాప్తు, నేరాల నియంత్రణ సులభతరమైందని వెల్లడించారు. రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ హైదరాబాదు నగరంలో ట్రాఫిక్ సమస్య లేకపోవడం వల్లే సాఫ్ట్ వేర్ రంగం అభివృద్ధి చెందిందని అన్నారు. డీజీపీ అంజని కుమార్ మాట్లాడుతూ పోలీసులు నిబద్ధత, సమన్వయంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు.

## రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

సభ ప్రశాంతంగా జరగాలంటే పరిసరాలు ప్రశాంతంగా ఉండాలన్నారు. శాసనసభ సమావేశాల కోసం పాస్‌లు జారీ చేయాలని, పాస్‌లు ఉన్న వారినే అనుమతించాలని సూచించారు. సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మండలి విప్ ఎంఎస్ ప్రభాకర్‌రావు, లెజిస్లేటివ్ సెక్రెటరీ నరసింహాచార్యులు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు రామకృష్ణారావు, అరవింద కుమార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జితేందర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహన్, సైబరాబాద్ కమిషనర్ స్టిఫెన్ రవీంద్ర, అసెంబ్లీ చీఫ్ మార్షల్ కరుణాకర్ పాల్గొన్నారు.

# బడ్జెట్ 2023-24

(మొదటి పేజీ తరువాయి)

ఇవీ ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు

**అమృతకాలంలో తొలి బడ్జెట్**

ఇది అమృతకాలంలో ప్రవేశపెడుతున్న తొలి బడ్జెట్ అంటూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. సప్త రుషుల తరహాలో ఏడు అంశాలకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం ఇచ్చామని చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచం ప్రకాశవంతమైన తారగా గుర్తించిందని.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలన్నింటి కంటే ఎక్కువగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7 శాతం వృద్ధి రేటును అంచనా వేస్తున్నామని ఆమె చెప్పారు.

**సప్తర్షుల్లా ఏడు ప్రాధాన్యాంశాలు ఉన్నాయన్నారు.**

1) సమీకృత అభివృద్ధి
2) అట్టడుగు వరకూ చేరుకోవడం
3) మౌలిక వసతులు, పెట్టుబడులు
4) సామర్థ్యాలను ఆవిష్కరించడం
5) గ్రీన్ గ్రోత్
6) యువశక్తి
7) ఆర్థిక రంగం

**కొత్తగా 157 నర్సింగ్ కాలేజీలు**

దేశంలో 2014 నుంచి ఏర్పాటైన 157 మెడికల్ కళాశాలలకు అనుబంధంగా కొత్తగా 157 నర్సింగ్ కాలేజీలను ప్రారంభిస్తామని ప్రకటించారు. ఐసీఎంఆర్ ప్రయోగ శాలల విస్తృతిని పెంచడంతో పాటు ఫార్మా రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తామని అన్నారు.

**వ్యవసాయ వృద్ధి నిధి, విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ ప్యాకేజీ**

ఇక, వ్యవసాయ రంగంలో స్టార్టప్‌లకు ప్రోత్సాహం ఉంటుందని నిర్మలా సీతారామన్ చెప్పారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఔత్సాహిక యువత వ్యవసాయ స్టార్టప్‌లు ఏర్పాటుచేస్తే సహకరించేందుకు వ్యవసాయ వృద్ధి నిధి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేలా కొత్త ఆలోచనలో ముందుకొచ్చే యువ పారిశ్రామికవేత్తలకు సహకారం అందుతుందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం చేసేందుకు వీలుగా కోటిమంది రైతులకు సాయం. అధిక విలువైన ఉద్యాన పంటల కోసం రూ. 2,200 కోట్లతో ఆత్మనిర్బర్ క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్‌కు రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. రూ. 2,516 కోట్లతో 63,000 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కంప్యూటరీకరణ చేపట్టనున్నట్లు చెప్పారు. పీఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ ప్యాకేజ్‌లో భాగంగా సంప్రదాయ చేతివృత్తులవారు తమ ఉత్పత్తుల నాణ్యత పెంచుకునేలా, ఉత్పత్తి పెంచేలా సహకరిస్తామన్నారు.

**చిరుధాన్యాల హబ్‌గా భారత్**

శ్రీ అన్న'(చిరుధాన్యాలు) ఉత్పత్తిలో భారత్ ప్రథమ స్థానంలో, ఎగుమతిలో ద్వితీయ స్థానంలో ఉందని నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. 'శ్రీ అన్న' గ్లోబల్ హబ్‌గా భారత్‌ను నిలిపేందుకు అనుసరించాల్సిన విధానాల రూపకల్పన, అందరికీ అందించేందుకు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న 'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్' పనిచేస్తుందని, కేంద్రం నుంచి ఈ సంస్థకు సహకారం అందుతుందని ఆమె వెల్లడించారు.

**రైల్వేల అభివృద్ధికి రూ. 2.4 లక్షల కోట్లు**

రైల్వేల అభివృద్ధికి బడ్జెట్‌లో రూ. 2.4 లక్షల కోట్లు కేటాయించారు. కొత్త లైన్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆర్థిక మంత్రి చెప్పారు. మౌలిక వసతుల అభివృద్ధికి 33 శాతం అధికంగా నిధులు కేటాయిస్తున్నామన్నారు. రాష్ట్రాలలో ఎయిర్ కనెక్టివిటీ పెంచేందుకు 50 కొత్త ఎయిర్‌పోర్ట్‌లు, హెలిప్యాడ్స్, వాటర్ ఏరో డ్రోన్స్ అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన మౌలిక వసతుల ప్రాజెక్టులకు రూ. 75 వేల కోట్లు కేటాయించారు. రాష్ట్రాలకు వడ్డీలేని రుణాల పథకం కోసం రూ. 13.7 లక్షల కోట్లు కేటాయించారు.

కాలుష్య కారక వాహనాల తొలగింపులో భాగంగా వాహన తుక్కు విధానాన్ని తీసుకొస్తున్నట్లు చెప్పారు.

**ప్రయోగ శాలలో వజ్రాల తయారీకి ప్రత్యేక నిధులు**

జాతీయ సహకార డేటా బేస్‌కు రూ. 2,516 కోట్లు, ఫిన్‌టెక్ సర్వీసుల కోసం డిజిలాకర్ కేవైసీ మరింత సరళీకరణ, ప్రయోగశాలల్లో వజ్రాల తయారీకి ఐఐటీకీ ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఈ-కోర్టుల ఏర్పాటుకు రూ. 7 వేల కోట్లు, పట్టణ మౌలిక వసతుల కల్పనకు రూ. 10 వేల కోట్లు కేటాయించారు. పర్యటక రంగ అభివృద్ధి కోసం దేశంలోని 50 ప్రాంతాలను ఎంపిక చేసి అభివృద్ధి చేయనున్నట్లు ఆర్థిక మంత్రి చెప్పారు. నేషనల్ హైడ్రోజన్ మిషన్ కోసం ఈ బడ్జెట్‌లో రూ. 19,700 కోట్లు కేటాయించారు. 2030 నాటికి 5 లక్షల టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

**గృహ కొనుగోలుదారులకు గుడ్ న్యూస్**

పీఎం ఆవాస్ యోజన పథకానికి ఈసారి బడ్జెట్‌లో నిధులు పెంచింది. గత బడ్జెట్‌లో పీఎం ఆవాస్ యోజనకు 48 వేల కోట్ల రూపాయలు ఉండగా, ఈ ఏడాది ఆ మొత్తాన్ని 79 వేల కోట్లకు పెంచినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు.

**జీడీపీలో 5.9 శాతం ద్రవ్యలోటు**

సవరించిన అంచనాల ప్రకారం 2023-24లో ద్రవ్యలోటు జీడీపీలో 5.9 శాతమని ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు జీడీపీలో 4.5 శాతానికి తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

**మహిళలు 7.5 శాతం వడ్డీతో ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం**

ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మహిళల కోసం ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు నిర్మలా సీతారామన్ చెప్పారు. మహిళల కోసం 'మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్' తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. రెండేళ్ల కాలానికి ఈ పథకం అందుబాటులో ఉంటుందని, ఈ పథకంలో ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 7.5 శాతం స్థిర వడ్డీ ఇస్తారని వెల్లడించారు. ఇందులో గరిష్ఠంగా రూ. 2 లక్షలు డిపాజిట్ చేయొచ్చు. అలాగే సీనియర్ సిటిజన్స్ పొదుపు పథకంలో భాగంగా డిపాజిట్ పరిమితిని రూ. 15 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు పెంచుతున్నట్లు చెప్పారు.

**కొత్త ఆదాయ పన్ను విధానం ఎంచుకున్నవారికి రూ. 7 లక్షల వరకు రిబేట్**

కొత్త ఆదాయ పన్ను విధానం ఎంచుకున్నవారికి రూ. 7 లక్షల వరకు రిబేట్ కల్పిస్తున్నట్లు నిర్మల సీతారామన్ ప్రకటించారు. ఈ పరిమితి ఇంతకుముందు రూ. 5 లక్షలుగా ఉండేది. వ్యక్తిగత ఆదాయపన్ను కొత్త ట్యాక్స్ శ్లాబ్‌లు

0 నుంచి రూ. 3 లక్షల వరకు - పన్ను లేదు
రూ. 3 లక్షల నుంచి రూ. 6 లక్షల వరకు - 5 శాతం పన్ను
రూ. 6 లక్షల నుంచి రూ. 9 లక్షల వరకు - 10 శాతం పన్ను
రూ. 9 లక్షల నుంచి రూ. 12 లక్షల వరకు - 15 శాతం పన్ను
రూ. 12 లక్షలు నుంచి రూ. 15 లక్షలు - 20 శాతం పన్ను
రూ. 15 లక్షలు దాటితే - 30 శాతం పన్ను

## దశల వారీగా డిజిటల్ విద్యా విధానం: మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మహబూబ్‌నగర్ : ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు అధునాతన వసతులు కల్పించి దశల వారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టనుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. జిల్లాలోని హన్వాడ మండల కేంద్రంలో రూ. రూ 52.97 లక్షలతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిరాదరణకు గురైన ప్రభుత్వ పాఠశాలలను మన ఊరు-మన బడి కార్యక్రమంతో కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలను ముస్తాబు చేస్తున్నామని అన్నారు. రూ. 7,289 కోట్ల నిధుల్ని కేటాయించారని తెలిపారు. నీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లు, విద్యుద్ధీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు, సిబ్బందికి సరిపడే ఫర్నీచర్ అందించడం, పాఠశాలలు మొత్తం నవీకరించనుందని వెల్లడించారు. శిథిలమైన గదుల స్థానంలో కొత్త క్లాస్ రూంల ఏర్పాటు, డిజిటల్ విద్య వంటి వాటిని అమలు చేసి ప్రభుత్వ విద్యా విధానం రూపురేఖలే మారనున్నాయని వివరించారు. హన్వాడ మండలంలో గతంలో ఉన్న బీసీ బాలికల గురుకులానికి అదనంగా మరో బీసీ బాలికల గురుకులాన్ని కేవలం 15 రోజుల్లో మంజూరు చేయించామని తెలిపారు. ఎస్సీ బాలికల గురుకులంతోపాటు కేజీవీబీ ఏర్పాటుతో బాలికల విద్యకు ముందడుగు పడిందని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి హన్వాడ మండలాన్ని సస్యశ్యామలం చేస్తామని మంత్రి తెలిపారు. మండల కేంద్రంలో రూ. 25 లక్షలతో నిర్మించిన ఓపెన్ జిమ్, రూ. 60లక్షలతో నిర్మించిన రైతు బజార్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, ఆర్డీవో అనిల్ కుమార్, ఎంపీపీ బాలరాజు, జడ్పీటీసీ విజయలక్ష్మి రమణారెడ్డి పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్స్ కు సహాయతా పేరుతో ఉచిత కోర్సును ప్రారంభించిన ఇన్నర్ వీల్ అసోసియేషన్...










హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):సికింద్రాబాద్ ఇన్నర్ వీల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా ట్రాన్స్ జెండర్స్ కు క్లినిక్ అండ్ బెడ్ అటెండెంట్ ఉచిత కోర్సును సహాయతా అనే పేరుతో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఇన్నర్ వీల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. సూర్జిత్ కౌర్, డిస్ట్రిక్ట్ చైర్మన్ లీల చంద్వాని, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్రెసిడెంట్ మిసెస్ జయంతి కన్నన్ లు ,ఇతర ఇన్నర్ వీల్ సభ్యులు, ఫామిలీ ప్లానింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తో కలిసి ప్రారంభించారు. సహాయతా అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ట్రాన్స్ జెండర్స్ నుద్దేశించిందని... వారిని సైతం వైద్య సేవా రంగంలో నిమగ్నం చేసేందుకు ఆ విధంగా వారు కూడా సమాజంలో తలెత్తుకుని జీవించేందుకు ఉపయోగపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. 2014 ఏప్రిల్ లో సుప్రీం కోర్టు ట్రాన్స్ జెండర్స్ ను థర్డ్ జెండర్స్ గా గుర్తించారని వారు పేర్కొన్నారు. మిగిలిన కోర్టులు సైతం ట్రాన్స్ జెండర్స్ ను ఆయా ప్రభుత్వాలు గుర్తించి వారికి విద్యా ఉద్యోగాలలో ప్రత్యేక కోటాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ట్రాన్స్ జెండర్స్ ను గుర్తించి వారికి ఈ సమాజంలో తలెత్తుకుని గౌరవ మర్యాదలతో బ్రతికేలా ప్రయత్నిస్తుందని నిర్వాహక సభ్యులు తెలిపారు. సికింద్రాబాద్ ఇన్నర్ వీల్ క్లబ్ , వారికి సంఘంలో సముచిత స్థానాన్ని కల్పించేందుకు తీవ్ర కృషి చేస్తుందని అందుకే వారికి సహాయతా అనే కార్యక్రమం ఉపయోగపడేలా శ్రీకారం చుట్టిందని అన్నారు. ఎఫ్ పి ఎ ఐ ద్వారా ట్రాన్స్ జెండర్సకు సహాయతా కార్యక్రమం ద్వారా ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ , వారికి సంఘంలో మంచి జీవితాన్ని ఇచ్చేలా కృషి చేస్తుందని తెలిపారు.

## చరిత్రలో నిలిచిపోయే విధంగా మన ఊరు-మనబడి : మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, మల్కాజ్‌గిరి : రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా మన ఊరు-మనబడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం పోచారం, మేడిపల్లి మండలం కమలానగర్‌కాలనీలో ఆధునీకీకరణ పాఠశాలలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిరుపేదలకు నాణ్యమైన చదువుతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు మన ఊరు-మనబడిని చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలన్నీ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తయారవుతున్నాయన్నారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయ్యాయని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు పెంచుతుండడంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేందుకు డిమాండ్ ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరం రెట్టింపు అవుతుందన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు రూ. 70 కోట్ల నిధులను మంజూరు చేసిందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గంథ్రాయల సంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, డిప్యూటి మేయర్ శివగౌడ్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగ్యస్త, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల సబ్సిడీకి మంగళం పాడేందుకు కేంద్రం కుట్ర : నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్ : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా రైతు వ్యతిరేక బడ్జెట్ అని, కేంద్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం రాజ్యమేలుతోందనది వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన స్పందించారు. వ్యవసాయరంగానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గించడంపై మండిపడ్డారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది వ్యవసాయరంగానికి 22శాతం కేటాయింపులు తగ్గించారని, గత బడ్జెట్‌లో రూ. 2.25 లక్షల కోట్లు కేటాయిస్తే.. ఈ సారి రూ. 1.75లక్షల కోట్లకు కుదించారన్నారు. కేంద్ర ప్రభుత్వం మెల్లగా ఎరువుల సబ్సిడీకి మంగళం పాడేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికే ఎరువుల ధరలు, డీజిల్, పెట్రోల్ ధరల పెంపుతో రైతులపై పెట్టుబడి భారం పెరిగిందన్నారు. అదే విధంగా ఉపాధి హామీ పథకానికి రూ. 29,400 కోట్లు తగ్గించడం దారుణమన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి రూపాయి కూడా పెంచలేదన్నారు. కానీ, విఫలమైన పంటల బీమా పథకానికి రూ. 1,249 కోట్లు పెంచారని తెలిపారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు కేటాయించింది కేవలం రూ. లక్ష మాత్రమేనని, దీన్ని బట్టి గమనిస్తే సీసీఐ ఇక కనుమరుగైనట్లేనని, ఇది పత్తి రైతులకు తీవ్ర అన్యాయం చేయడమేనన్నారు.

## అవినాష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు





ప్రజాపాలన షాబాద్ ::సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అందుకనే బీఆర్ఎన్ పార్టీలో చేరేందుకు అన్ని పార్టీల, ప్రాంతాల నాయకులు ముందుకు వస్తున్నారని జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆయన నివాసంలో పెద్దవీడు గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా కేవలం అభివృద్ధి తపించేది సీఎం కేసీఆర్ ఒకరేనని ఆయన గుర్తు చేశారు. వ్యక్తిగత, సామూహిక అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ పథకాలను రూపొందిస్తున్నారని, అమలు పరుస్తున్నారని చెప్పారు.పార్టీలో చేరిన వారిలో వార్డు మెంబర్లు ఎల్. రాజు, కే. నరసింహ, మాజీ వార్డ్ సభ్యుడు జి.కృష్ణయ్య గౌడ్, సుధాకర్, రాజు, రవి, తదితరులు పార్టీలో చేరగా నాయకులు యాదగిరి, మల్లేష్ శ్రీధర్ ,వీరేందర్ బి, అశోక్ గౌడ్, చక్కటి దేవేందర్ రెడ్డి, బి. ప్రసాద్, బాలరాజు గౌడ్, కుమార్ యాదవ్, నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ అభివృద్ధికి 11 కోట్ల 70 లక్షల నిధులు మంజూరు:జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి





షాబాద్ : బుధవారం షాబాద్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పలువురు సర్పంచులు, నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీ చైర్పర్సన్ అనిత రెడ్డి, ఎంపీ డా. గడ్డం రంజిత్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తదితరుల సహకారంతో మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, ప్రహరీ గోడల నిర్మాణాలు, అత్యవసర పనుల కోసం ఈ నిధులను ఎన్ఆర్ఈజీఎస్, హెచ్ఎండిఏ, సీఎం ప్రత్యేక నిధులు, ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు, జిల్లా పరిషత్ నిధుల రూపంలో అందాయన్నారు. మండలంలోని 41 గ్రామపంచాయతీల పరిధిలోని 61 హ్యాబిటేషన్ లన్నింటికీ నిధులను అందేట్లుగా చూసామని వివరించారు. ఇందులో భాగంగా ప్రస్తుతం రూ.5 కోట్ల 15 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, 2 కోట్ల సీఎం ప్రత్యేక నిధులు, రూ.3 కోట్ల నిధులు, మరో రూ. 70 లక్షల ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ప్రత్యేక నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు అందించడం జరుగుతుందని వెల్లడించారు. సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ఈ నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు ఐకేటాయించుకొని సకాలంలో, నాణ్యత ప్రమాణాల ఆధారంగా పూర్తి చేసుకోవాలని అన్నారు. నిధులు అందించిన తమ నేతలకు ధన్యవాదాలు తెలుపుతూ అందరి సహకారంతో మండలాన్ని జిల్లాకే ఆదర్శవంతంగా షాబాద్ మండలాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్దుతామని అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ల నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం తో పాటు రాబోయే రోజుల్లో భారతదేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు.సర్పంచులు శ్రీరామ్ రెడ్డి, మంగమ్మ, దర్శన్, మండల సీనియర్ నాయకులు జడల రాజేందర్ గౌడ్, జీవన్ రెడ్డి, రాందేవ్ యాదవ్, బలవంత్ రెడ్డి,శ్రీనివాస్, సంకేపల్లిగూడ, పోలారం ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బడ్జెట్ లో 500 కోట్లతో గల్ఫ్ బోర్డ్ కు నిధులు కేటాయించాలి

### తెలంగాణ గల్ఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాణ భూమయ్య




జన్నారం, ఫిబ్రవరి 01, ప్రజాపాలన:ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ బడ్జెట్ సమావేశాలలో రూ.500 కోట్లతో గల్ఫ్ సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని తెలంగాణ గల్ఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాణ భూమయ్య డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణా గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి దుబాయ్ శాఖ అధ్వర్యంలో దుబాయ్ లో తెలంగాణ కార్మికుల సంక్షేమ సమితి నాలుగవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖర్లతో దుబాయ్ నుంచి ఫోన్ లో మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ బాధితుల సమస్యలపైన పోరాడుతూ , గల్ఫ్ ఉద్యమాలలో పాల్గొంటూ, చనిపోయిన గల్ఫ్ కార్మిక కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తూ, ఇబ్బందుల్లో ఉన్న గల్ఫ్ కార్మికులకు జాతీయంగానే కాకుండా అంతర్జాతీయంగా తమ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబాయ్ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ హాలీం, బర్ దుబాయ్ కోహడినేటర్ కునారపు రమేష్ కల్లెడ నర్సయ్య, సాయి కడం మండల అధ్యక్షులు ధర్మజీ సత్తన్న, దుబాయ్ కోఆర్డినేటర్స్ రాంరెడ్డి, సింగ సాని రమేష్, సింగ సాని సతీష్, దండవేణి వినోద్, చొప్పరి శ్రీనివాస్, గంగారం, బుర్ర గడ్డ వెంకటేష్ గౌడ్, మెరుగు సత్య గౌడ్, లక్సెటిపెట్ ఇంచార్జ్ సాయికుమార్, నంబయ్య, రామన్న, మహేష్, శ్రీనివాస్, గణేష్, ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, ఆంధ్ర ప్రదేశ్ చెందిన గల్ఫ్ కార్మికులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ స్మైల్09 విజయవంతం: అదనపు ఎస్పీ అచ్చేశ్వర్ రావు




ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి01 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా బాలలకు హక్కులను కల్పించడానికి ఆపరేషన్ స్మైల్ 09,జనవరి 1 నుండి 31వరకు చేసిన రెస్క్ ఆపరేషన్ కృషి లభించిందని జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వర్ రావు బుధవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీఅచ్చేశ్వర్ రావు మాట్లాడుతూ జిల్లాలో రెండు డివిజన్లలో కలిపి మొత్తం 43 మంది బాల బాలికలను గుర్తించినట్లు వివరించారు. ఆసిఫాబాద్ డివిజన్లో 21 మంది, కాగజ్ నగర్ డివిజన్లో 22 మంది బాలబాలికలు, మొత్తం 42 మంది బాలురు కాగా,1బాలిక ఉందన్నారు. ఈ ఆపరేషన్ లో పోలీస్ శాఖ, విద్యాశాఖ, రెవిన్యూ, కార్మిక, బాలల రక్షణ విభాగం అధికారులు ఉన్నారన్నారు. జిల్లాలో ఉన్న కార్మికులను గుర్తించి వాళ్ళని బడిలో చేర్పించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తున్న వారిపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 18 ఏళ్ల లోపు ఉన్న పిల్లలను పనిలో పెట్టుకున్న యాజమాన్యాలకు జరిమానాలు విధించారు. చిన్నారుల తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చి, తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి ఆసిఫాబాద్ డివిజన్ ఇన్చార్జిగా ఎస్సై రామన్, కాగజ్నగర్ డివిజన్ ఇన్చార్జిగా ఎస్సై అబ్దుల్ సత్తార్ లను స్మైల్ 09 బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఆఫీసర్ మహేష్, సుధాకర్,వెల్ఫేర్ ఆఫీసర్ సావిత్రి, సత్యనారాయణ,సూర్య కళ, షీ టీం ఇన్చార్జి ఎస్సై రాజేశ్వర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి రూ కోటి మంజూరు చేయాలి



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 31 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ బాలేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ కోటి నిధులు మంజూరు చేయాలని జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు, ఎంపీపీ మల్లికార్జున్, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్ లు కోరారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేసే విధంగా సంబంధిత మంత్రి దిష్టికి తీసుకు వెళ్లాలని, టిఆర్ఎస్ నాయకులు, ప్రముఖులు, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుండు రాజుల కాలంలో స్వయంభూకగా వెలసిన ఆలయం ప్రస్తుతం స్థిరావస్థలో ఉందని, భక్తుల కొంగుబంగారంగా వెలుగొందుతున్న ఆలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆలయ పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని కోరారు. ఎమ్మెల్యే వినతి పత్రం అందజేసిన వారిలో టిఆర్ఎస్ నాయకులు గుండా వెంకన్న, వైరగారే శ్రీనివాస్(చారి) గోపాల్ నాయక్, నిసార్, తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రేఖానాయక్



జన్నారం, ఫిబ్రవరి 01, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పోన్కల్ గ్రామంలో మన ఊరు మనబడి పథకంలో భాగంగా పోన్కల్ గ్రామంలో బుధవారం ప్రాథమిక పాఠశాల పునర్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీర్ రేఖనాయక్ హాజరై ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఊరు మనబడి పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలకు మార్దశ వచ్చిందని, తెలంగాణలో ప్రతి పేద విద్యార్థులకు పాఠశాలలో చక్కటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకే మన ఊరు మన బడి పథకమని అమె అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 12 రకాల వసతులతో పాఠశాలలు అందంగా రూపుదిద్దు కోన్నాయన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో మొదటిగా రెండు పాఠశాలలు మన ఊరు మనబడిలో పోన్కల్, చింతలపల్లి ప్ సిద్ధంగా ఉన్నాయన్నారు. అందులో భాగంగా పొన్కల్ ప్రాథమిక పాఠశాల 25 లక్షల వ్యయంతో పూర్తి చేయబడిన పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించారన్నారు. అనంతరం అదే గ్రామంలో ప్రభుత్వం నుండి పొందే దళిత బందు గురించి ఎమ్మెల్యే ఎస్సీ కాలనీలో అవగాహన కల్పించారు. దళిత బంధు కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న వారికి తమ వంతుగా సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కరుణారాణి, ఎస్ఐ సతీష్, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, ఏఎంసి చైర్మన్ శ్రీపతి పద్మ, వైస్ చైర్మన్ గొట్ల రాజేష్ యాదవ్, ఎంపీపీ మాదాడి సరోజన, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్, ఫోన్కల్ సర్పంచ్ జక్కు భూమేష్, ఉపసర్పంచ్ శ్రీనివాసగౌడ్, ఎంఈఓ విజయ్ కుమార్, కట్ట రాజమౌళి, పోన్కల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజా ప్రతినిధులు, పోన్కల్ గ్రామ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జగదాంబ భవాని శ్రీశ్రీ జగద్గురువు సేవాలాల్ మహారాజ్ 16వ వార్షికోత్సవం

### శివారెడ్డి పెట్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ నేనావత్ కిషన్ నాయక్





వికారాబాద్ బ్యూరో 1 ఫిబ్రవరి ప్రజాపాలన : వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ తండాలో శ్రీశ్రీశ్రీ జగదాంబ భవాని శ్రీ శ్రీ జగద్గురు సేవాలాల్ మహారాజ్ ఆలయ 16వ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని శివారెడ్డి పెట్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ నేనావత్ కిషన్ నాయక్ అన్నారు. బుధవారం ప్రజాపాలన బ్యూరో రిపోర్టర్ తో మాట్లాడుతూ వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ తండాలో శ్రీ శ్రీ తపస్వి బాల బ్రహ్మచారి జగద్గురు రామ్ రామ్ మహారాజ్ వారి ఆశీస్సులతో శ్రీశ్రీశ్రీ జగదాంబ భవాని శ్రీ శ్రీ జగద్గురు సేవాలాల్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవాన్ని ఫిబ్రవరి 1 నుండి 4వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని వివరించారు. సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధకే శరణ్య త్ర్యయంబకే గౌరీ నారాయణి నమోస్తుతే. స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీ శుభ కృత్ నామ సంవత్సర మాఘమాస శుద్ధ ఏకాదశి బుధవారం 1 ఫిబ్రవరి నుండి ఘనంగా ఆలయ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఫిబ్రవరి ఒకటవ తేదీన గణపతి పూజ పుణ్యాహవాచనము యజ్ఞ ప్రతిష్ట నవగ్రహా ఆరాధన రుత్విక్ వరణం రుద్రాభిషేకం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమాల పరంపర కొనసాగిందన్నారు. ఫిబ్రవరి 2వ తేదీన గురువారం రోజు శ్రీ దుర్గా హవనం నవగ్రహ హవనం అష్టదిక్పాలక హోమం శ్రీ శ్రీ వెంకట దాసుల వారి ఆధ్వర్యంలో గీతా యజ్ఞం తీర్థ ప్రసాద కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు ఫిబ్రవరి మూడవ తేదీ శుక్రవారం అమ్మవారికి పంచామృతాభిషేకం విశేష పంచామృతాభిషేకం విశేష అభివృద్ధి సహస్ర కలశాభిషేకం అలంకరణ స్వస్తివచనము పల్లకి సేవ ఫిబ్రవరి 4వ తేదీ శనివారం చతుర్దశి విశేష అలంకరణ సేవ ఆశీర్వచనం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ తీర్థప్రసాదాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పుణ్య దంపతులు నేనావత్ కిషన్ నాయక్ జమునాబాయి సుగుణబాయి. నేనావత్ రవీందర్ నాయక్ అంబికా ధరమ్ రాజ్ నాయక్. నేనావత్ పరశురాం నాయక్ హారతి భాయ్ అర్చన దయానంద్ నాయక్ ఆయుషి బాయి. రాంజీ నాయక్ రోజా బాయ్ అవంతిక బాయి మహేశ్వరి బాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| ఎన్.బందయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| జి.అర్జున్ | - | శంకరపట్నం | - | 7386777544 |
| ఎం.యాదయ్య | - | చేవేళ్ల నియోజకవర్గం | - | 8328236516 |
| ఎం.మురళీ | - | షాబాద్ | - | 9989770468 |

## యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి సంతోష్ కు ఘన సన్మానం: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భానూరి ఉపేందర్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 01 ఫిబ్రవరి ప్రజాపాలన : రాహుల్ గాంధీ చేపట్టిన కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్రలో ఆద్యంతం పాల్గొని వికారాబాద్ చేరుకున్న యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోల్కుంద సంతోష్ కు ఘన సన్మానం నిర్వహించామని చేవెళ్ళ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భానూరి ఉపేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జోడో పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకొని బుధవారం వికారాబాద్ కు విచ్చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోల్కుంద సంతోష్ ను వారి స్వగృహంలో ఘనంగా సన్మానించామని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, పులుమద్ది గ్రామ మాజీ సర్పంచ్ శివయ్య ముదిరాజ్, మాజీ ఎంపిటిసి మల్లేశం, ఉద్యమ కారుడు సామల కృష్ణా రెడ్డి, నాగేష్ కొత్తగడి, కరుణాకర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లపాడు గ్రామంలో గోపాల మిత్ర క్యాంపు విజయవంతం



బోనకల్, ఫిబ్రవరి 1 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో మంగళవారం జరిగిన గోపాల్ మిత్ర క్యాంపును సర్పంచ్ మర్రి తిరుపతిరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు మండల డాక్టర్ పి. నాగేశ్వరావు 28 నల్ల పశువులకు, 10 తెల్ల పశువులకు, గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స , మందులు ఉచితంగా అందజేశారు. గేద దూడలకు నట్టల మందులు త్రాగించడం జరిగినది. ఈ కార్యక్రమానికి గ్రామంలోని రైతులు బుంగ లక్ష్మయ్య , మరీదు వెంకటేశ్వర్లు,మోదుగు రమేష్ , పశువైద్య సిబ్బంది గోపాల్ మిత్ర సూపర్వైజర్ మోతుకూరి వెంకటేశ్వర్లు, లైవ్ స్టాక్ అసిస్టెంట్ నాగేంద్ర కుమార్ ,గ్రామ గోపాల మిత్రులు అశోక్, నాగేశ్వరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చేయూతనిస్తూ స్టడీ మెటీరియల్ ను అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి





ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 1 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రతి సంవత్సరం 10వ తరగతి చదువుతున్న తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ను మర్రి నిరంజన్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా అందజేస్తున్నారు, అందులో భాగంగా ఈ రోజు తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ మరియు యంజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు %డ% ఇంగ్లీష్ మీడియం స్టడీ మెటీరియల్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు %డ% ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఉచితంగా విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు, పాఠశాలలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం మర్రి నిరంజన్ రెడ్డి ని సన్మానించారు, స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థిని విద్యార్థులు మర్రి నిరంజన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో యంజాల హై స్కూల్ ప్రిన్సిపల్ రాందాస్, మన్నెగూడ హై స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి, స్థానిక కౌన్సిలర్లు అనురాధ దర్శన్, యాదగిరి, నాయకులు సామ భీమ్ రెడ్డి ,పన్నాల మధుసూదన్ రెడ్డి, ఎమ్మెన్నార్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, ఎమ్మెన్నార్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌తో అమిత్‌జోగి భేటీ

హైదరాబాద్ : ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి అజిత్ జోగి తనయుడు, జనతా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమిత్ జోగి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ ముఖ్యనాయకులతో కలిసి బుధవారం ప్రగతి భవన్‌కు వచ్చిన అమిత్ జోగి, సీఎం కేసీఆర్‌తో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, దేశంలోని రాజకీయ పరిణామాలు, జాతీయ వ్యవహారాలపై చర్చించారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీ విధి విధానాలను ఆసక్తితో అధినేత కేసీఆర్‌ను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తుల అవసరం ఉందని అమిత్ జోగి అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీని స్థాపించడాన్ని ఆహ్వానించారు. అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్ర పాలనను దేశానికి ఆదర్శంగా నిలిపారని, సంక్షేమం అభివృద్ధి రంగాల్లో దేశంలో ముందు వరసలో తెలంగాణను నిలిపేందుకు కృషి చేశారని సీఎంను అభినందించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు అమిత్ జోగి శుభాకాంక్షలు తెలిపారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహ భూమి పూజ



మధిర రూరల్ ఫిబ్రవరి 1 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో బుధవారం నాడు చిలుకూరు గ్రామంలో, గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ వారి ఆధ్వర్యంలో ఎస్సీ నాయకులు శ్రీ పరిమ బెంజమిన్ నేతృత్వంలో బిసి నాయకులు శ్రీ ఆనంతమల్లయ్య ఎస్టీ నాయకులు మళ్ళా ఆదయ్య సీనియర్ టీడీపీ నాయకులు నిడమానూరు వెంకటేశ్వరరావు తదితరుల వారి ఆర్థిక సాయంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహ భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిరాష్ట్రలి లినాయకులు సీనియర్ నేత డాక్టర్ వాసిరెడ్డి రామనాథంలి చే భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడిందిపూజా కార్యక్రమం అనంతరం వివిధ మండలాలు గ్రామాల నుండి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులను ,ఉద్దేశించి డాక్టర్ రామనాథ%శీ% మరియు రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, మధిర రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు మారనీడు పుల్లరావు మల్లాది హనుమంతరావు కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు చావా శివాజీ ఐతం రామారావు వట్టి కొండ మోహనరావు ఐటీడీపీ మధిర ఇంచార్జి అనుమోలు సతీష్ అన్నవరం టీడీపీ నాయకులు వీరులపాడు టీడీపీ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు నాయకులు ఆనందరావు తెలుగు మహిళా నాయకురాళ్ళు మన్నెపల్లి రత్నకుమారి పరిమ శిరీష తదితరులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎక్కడుంది అన్నవారు మొత్తం గుర్తుంచుకోవాలి మొన్న ఖమ్మం చంద్రబాబు భారీ బహిరంగ సభకు విచ్చేసిన సుమారు రెండు లక్షల 50 వేల మంది కార్యకర్తలను చూసి కెసిఆర్ కి భయం పుడుతుందని అన్నారు, అంతేకాదు పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో 2024లో అధికారంలో రాబోతుందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా మన పార్టీ కింగ్ మేకర్ అని తెలియజేశారు. ఇప్పుడు కూడా నియోజకవర్గంలో అనేక విగ్రహాలు ఆవిష్కరించబడుతున్నాయి అంటే ఏ స్వార్థం ఆశించకుండా పసుపు జెండా మోస్తున్న కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి నా నమస్కారాలు తెలియజేస్తున్నాను అని అన్నారు,చిలుకూరు గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీకి, మరియు సిద్దిల మోహన్ కుమార్ చాపలమడుగు విజయరావు , బండారు నరేష్, తాళ్లూరి వెంకటేశ్వరరావు మంద నాగేశ్వరావు చేపలమడుగు బాబూరావు పెసరవెల్లి రవీంద్ర నిడమానూరు నరసింహారావు చాట్ల చిన్నబ్బాయి, మరియు నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. చిలుకూరు గ్రామ బలహీన వర్గాలు ప్రారంభించిన ఈ ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ట లికార్యక్రమానికి పలువురు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారుతదుపరి నిర్వహించిన సమావేశంలో లిరాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ మాతృమూర్తి కౌసల్యమ్మగారి మృతికి మౌనం పాటించి నివాళులులి అర్పించారు.

## మన ఊరు - మన బడి కార్యక్రమంలో పాఠశాలను ప్రారంభించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి



మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలో మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ప్రారంభించారు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ కు మాత్రమే దక్కుతుందని,విద్యార్థులకు నాణ్యమైన విద్య,ప్రజల యొక్క సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అయన అన్నారు,ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య,స్థానిక మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ ఛైర్మెన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,కో–ఆప్షన్ మెంబర్లు,బీ.అర్.ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,పాఠశాల విద్యార్థులు,ఉపాద్యాయులు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు ..

## సేవా కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయం: జర్నలిస్టు మిత్రులు



మధిర ఫిబ్రవరి 1 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు సీనియర్ పాత్రికేయుడు సాక్షి విలేకరి వారి కుమారుడు జన్మదిన వేడుకలు సందర్భంగా డాక్టర్ వసంతమ్మ మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానంఘనంగా అట్లూరి విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు మధిర సాక్షి ఆర్సీ ఇన్చార్జి అట్లూరి సాంబిరెడ్డి కుమారుడు ప్రవాస భారతీయులు కుమారుడు అట్లూరి విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు మధిర వసంతమ్మ మానసిక వికలాంగుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి అన్నదానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నదానం చేయటం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి వారు తెలిపారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు హాజరై నిండు నూరేళ్లు ఆయుష్ ఆరోగ్యంతో ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు జర్నలిస్టు మిత్రులు వారు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపుల సంఘం రాష్ట్ర నాయకులు పులిబండ్ల శ్రీనివాసరావు సీనియర్ పాత్రికేయులు మిరియాల శ్రీనివాసరావు, కొంగర మురళి, మామిళ్ళ పల్లి కృష్ణ ప్రసాద్, తాళ్లూరి అప్పారావు, నీరు కొండ మురళి, చేకూరి వినోద్, బిక్కి లక్ష్మణ్, పాగి బాలస్వామి, దుబాసి రాజేష్, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, కాకరపర్తి శ్రీనివాసరావు, సివిఆర్ వినోద్, రాజ్ న్యూస్ గణేష్, ప్రజా దర్బార్ శ్యామ్ సికే న్యూస్ పవన్, రమేష్, సేవాసదనం కేర్ టేకర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులు ప్రారంభించిన సిఎల్పీ నేత





బోనకల్, ఫిబ్రవరి 1 ప్రజా పాలన ప్రతినిధి: మండల లోని ఆళ్ళ పాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు మన ఊరు మన బడి నిధుల నుండి మంజూరీ అయిన అభివృద్ధి పనులను మంగళవారం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ముందుగా ఆయనకు పాఠశాల విద్యార్థులు,గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ పాఠశాల పాలకవర్గం,సిబ్బంది ఘన స్వాగతం పలికారు,విద్యార్థుల తో కలిసి తరగతి గదులు పరీక్షించారు. ఈ సందర్భంగా బట్టి మాట్లాడుతూ..రంగులేసిన అంత మాత్రాన పాఠశాల అభివృద్ధి అనుకోలేము విద్యార్థులకు సరిపడా బోధనా సిబ్బంది ఉండాలని,విద్య అభివృద్ధి అనేది అంచలంచెలుగా జరుగుతుందని,నాడు విద్య లేని వాడు వింత పశువు అనే వాళ్ళమని,ఉసికెలో దిద్దిన దగ్గర నుండి డిజిటల్ క్లాస్ రూం వరకు వచ్చామని,విద్య,వైద్యం అనేది ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యతని,బోధనా సిబ్బంది లేకుండా విధ్యాబివృద్ధి సాధ్యం కాదని,ఇంతటి ఆవకాశము ప్రభుత్వ పాఠశాలలో ఉంటే కూడా విద్యార్థులు ప్రవేట్ పాఠశాలలకు ఎందుకు వెళ్తున్నారో అందరూ ఆలోచించాలని,ఆళ్ళ పాడు పాఠశాల నందు ఉన్న విద్యార్థులకు తెలుగు మీడియం,ఇంగ్లీష్ మీడియం ఏక కాలంలో బోధన చేస్తున్నాం అని సిబ్బంది చెపుతున్నారు. అలా చేయడం వలన విద్యార్థులకు అర్థంకాని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అందుకే సరిపడా బోధనా,బోధనేతర సిబ్బంది ఉండాలి అప్పుడే పాఠశాలల్లో విద్యాభివృద్ధి జరుగుతుందని, ఉపాధ్యాయులకు నా ముఖ్య విజ్ఞప్తి మీ హక్కుల కోసమా పోరాటం లాగే పాఠశాల బోధనా సిబ్బంది నీ నియమించాలని పోరాటం చేయాలని అన్నారు.రైతులు, పేదలు తమ కష్టం పిల్లలు చేయకూడదు అనే వారు వారి పిల్లలను చదివిస్తున్నారు. నిధుల నుండి కూడా పాఠశాల లకు కోటిన్నర నిధులు ఇచ్చానని,భవిష్యత్ లో డిజిటల్ పాఠశాలలకు కూడా ఇస్తానని ఆ విధంగా పాఠశాల లు వచ్చేలాగ ప్రయత్నం చేస్తానని అన్నారు. పాఠశాల లకు స్కావెంజర్స్ లు ప్రత్యేకంగా ఉండేలాగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తానని వారికి హామీ ఇచ్చారు. విద్యార్థులందరు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉపాధి పనులు ప్రారంభం



మధిర రూరల్ ఫిబ్రవరి 1 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో రాయపట్నం గ్రామంలో బుధవారం నాడు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉపాధి పనులు ప్రారంభించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు వంద రోజులు పనులకి రావాలని గ్రామంలో పొలాల్లో గెట్లు పోయటం రాళ్లు ఏరటం ఊట కుంటలు, డొంక రోడ్లకి రెండు పక్కల ముళ్ళ కంచ తొలగించడం పంట కాలువలు పూడిక తీయటం మరెన్నో పనులు చేయుటకు గ్రామంలో ప్రజలు ఎన్ ఆర్ ఈ జి ఎస్ %చీ=జు+టా% ఎన్.ఆర్ ఈ జి ఎస్ ఉపాధి హామీ100 రోజులు పనులు వినియోగించుకోగలరని కోరుకుంటూ గ్రామ సర్పంచి లినంద్రు సుశీలలి పనులు ప్రారంభించినారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోట సునీత ఫీల్డ్ అసిస్టెంట్ భారతి గారు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి: గ్రామ సర్పంచ్ రావూరి శివ నాగకుమారి



మధిర రూరల్ ఫిబ్రవరి 1 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో బుధవారం నాడుమాటూరుపేట గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన.సర్పంచ్ రావురి శివనాగకుమారితెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమ శిబిరాన్ని గ్రామంలో పంచాయతీ కార్యాలయ ఆవరణ నందు బుధవారం గ్రామ సర్పంచ్ రావూరి శివనాగకుమారి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రెండోవిడత కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఉచిత కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకొని కళ్లద్దాలను, మందులను ఉచితంగా పొందవచ్చు అన్నారు.దూరపు చూపు,దగ్గర చూపు సమస్యలు ఉన్న వారు కూడా పరీక్షలు చేయించుకొని అవసరమైన మందుల శిబిరంలో పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, కంటి వెలుగు శిబిరం ఇన్చార్జి డాక్టర్ సంగేపు గోపి,ప్రభుత్వ హాస్పిటల్ సూపర్వైజర్ భాస్కరరావు, పంచాయతీ సెక్రెటరీ ఐలూరి నరేందర్ రెడ్డి, వెలుగు సిసి మేడూరి మురళీకృష్ణ, గ్రామస్తులు తాటికొండ వెంకటేశ్వరరావు, రావూరి రామారావు, మాజీ సర్పంచ్ బోల్లెద్దు వెంకయ్య, తల్లపురెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీ స్థాయి ఎక్కడ నీ పార్టీ ఎక్కడ నీవు ఎక్కడ బిఆర్ఎస్ పార్టీ విమర్శించే అర్హత లేదు: సీనియర్ నాయకులు మొండితోక జయకర్



మధిర ఫిబ్రవరి 1 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నాయకులు విలేకరుల సమావేశంలో రాజకీయ పదవుల కోసం పార్టీ మారే నీవు లేని రాజకీయాలకు కేరాఫ్ డాక్టర్ కోట రాంబాబురాజకీయ పదవుల కోసం పార్టీ మారే నీవు నీ స్థాయికి మించి జిల్లాస్థాయి నాయకులను విమర్శించే అర్హత నీకెక్కడిది..?నిబద్ధతలేని రాజకీయాలు చేస్తూ పార్టీలు మారే నీవు తాతా మధు ని విమర్శించే స్థాయి నీకుందా..?గతంలో నీవు ఎమ్మెల్యే సీటు కావాలని తాత మధు గారిని అడగలేదా..?నీవు రాజకీయాల్లోకి రావటమే పదవి ఆశించి వచ్చిన సంగతి ప్రజలకు తెలియదా..?కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.గత ఎన్నికల్లో టిఆర్ఎస్ ఎమ్మెల్యే ఓటమికి నీవు కారణం కాదా..? డాక్టర్ కోటా రాంబాబు నువ్వు స్థాయిని మరిచి మాట్లాడటం సరైనది కాదు..రాజకీయాల్లో ఇస్తాను సారంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదు.టిఆర్ఎస్ పాలనలో మధిర మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడుస్తుంది.రాజకీయాల్లో ఎవరికి అంత తేలిగ్గా పదవులు రావు. ఓ సిద్ధాంతం, నిబద్దత కష్టపడి పనిచేసిన వారే రాజకీయాల్లో రాణిస్తారు అన్న సంగతి రాంబాబు గుర్తుంచుకోవాలి.బిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు పై ఫైరైన బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొండితోక జయాకర్. పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కనుమూరువెంకటేశ్వ రావు వెంకన్న బివిఆర్ అరిగి శ్రీను జీవి రెడ్డి అప్పారావు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దసరా కు మళ్లీ మెగా..నందమూరి ఢీ



టాలీవుడ్ కు మిగిలిన సీజన్లు మూడే మూడు. సంక్రాంతి. సమ్మర్. దసరా. ఈ సీజన్లలోనే పెద్ద సినిమాలు విడుదల చేయాలనుకుంటారు. నాన్ సీజన్ లో వస్తే ఏమవుతుందో అన్న భయం వెంటాడుతూ వుంటుంది. ఎన్ని పెద్ద కబుర్లు చెప్పినా, చివరకు చేసేది ఇదే. ఈసారి దసరాకు కాస్త అటు ఇటుగా చాలా సినిమాలు మోహరిస్తున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ లో వస్తోంది దసరా. దానికి కాస్త రెండు వారాలు ముందు నుంచి అటు ఇటుగా సినిమాలు ప్లాన్ చేస్తున్నారు. అయితే ఎవరు వస్తారు? ఎవరు ఆగుతారు? అన్నది తరువాత తెలుస్తుంది. ముందు అయితే ఎవరి సన్నాహాలు వారివి. అందులోనూ 2024 సంక్రాంతికి భారీ సినిమాలు వస్తాయని తెలుస్తోంది. వాటితో పోటీపడడం కష్టం. అది శంకర్–రామ్ చరణ్ సినిమా కావచ్చు. బన్నీ–సుకుమార్ సినిమా కావచ్చు. ప్రభాస్–ప్రాజెక్ట్ కే సినిమా కావచ్చు. అందుకే అందరి దృష్టి ఈ ఏడాది దసరా మీద పడింది.ప్రభాస్ సలార్ సినిమాకు ఇప్పటికే డేట్ ఇచ్చేసారు. సెప్టెంబర్ నెలాఖరు అని. మెగాస్టార్ తో అనిల్ సుంకర నిర్మించే భోళాశంకర్ సినిమాను దసరాకు రెడీ చేయాలని డిసైడ్ అయిపోయారు. ఈ మేరకు ప్లాన్ చేస్తున్నారు.పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమాను ఎలాగైనా దసరాకు రెడీ చేయాలని నిర్మాత ఎఎమ్ రత్నం..దర్శకుడు క్రిష్ ల సంకల్పం. కానీ అది పవన్ దయ మీద ఆధారపడి వుంటుంది.బాలయ్య–అనిల్ రావిపూడి–సాహు గారపాటి సినిమా కూడా జూలై నెలాఖరుకు పూర్తి చేసి, దసరాకు కాస్త ముందుగా విడుదల చేయాలని ఆలోచనలు సాగుతోంది.

# పూజను వివాహమాడిన తెలుగు డైరెక్టర్



గతంలో రచయితగా పరిచయమై తర్వాత దర్శకుడుగా మారిన వారు ఎంతోమంది ఉన్నారు. కానీ హీరోగా పరిచయమై తర్వాతి కాలంలో రచయితగా మారి చివరికి దర్శకుడుగా సెటిలైన వారు మాత్రం చాలా తక్కువ మంది ఉన్నారు. అలాంటి వారిలో వెంకి అట్లూరి కూడా ఒకరు. అయితే తాజాగా వెంకి అట్లూరి వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. పూజ అనే యువతీని ఆయన వివాహం చేసుకున్నాడు. ఆయన వివాహానికి సంబంధించిన విషయాన్ని హీరో నితిన్ బయటపెట్టాడు.ప్రస్తుతం నితిన్ ఆంజనేయ స్వామి దీక్షలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వెంకీ అట్లూరి వివాహానికి హాజరైన నితిన్ తన భీష్మ దర్శకుడు వెంకీ కుడుములతో కలిసి నూతన వధూవరులతో ఉన్న ఫోటోని సోషల్ మీడియాలో షేర్ చేశారు. జీవితంలో కొత్త అధ్యాయం మొదలు పెడుతున్న వెంకీ అట్లూరికి కంగ్రాట్స్ తెలిపారు. పూజతో నీ జీవితం మరింత ఆనందంగా ఆనందంగా మారాలని కోరుకుంటున్నాను అంటూ నితిన్ కామెంట్ చేశారు. ఈ ఇద్దరు కలిసి రంగ్ దే అనే సినిమా చేశారు. ఇక వెంకి కెరియర్ విషయానికి వస్తే జ్ఞాపకం అనే సినిమాతో 2010 సంవత్సరంలో ఆయన హీరోగా మారాడు. అయితే హీరోగా ఏమాత్రం గుర్తింపు దక్కకపోవడంతో కొన్నాళ్లపాటు సైలెంట్ అయిపోయాడు. ఆ తర్వాత రచనల మీద ఆసక్తితో స్నేహ గీతం ఇట్స్ మై లవ్ స్టోరీ వంటి సినిమాలకు రచయితగా పనిచేశారు. 2018లో వరుణ్ తేజ్ హీరోగా తెరకెక్కిన తొలిప్రేమ అనే సినిమాతో దర్శకుడుగా పరిచయమైన వ్యక్తి వెంకి అట్లూరి. ఆ తర్వాత కాలంలో నితిన్ తో రంగ్ దే... అఖిల్ తో మిస్టర్ మజ్ను అంటే సినిమాలు తెరకెక్కించారు. ప్రస్తుతం వెంకీ అట్లూరి ధనుష్ తో వాథి అనే సినిమా తెరకెక్కిస్తున్నారు. ఇది తెలుగు తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతోంది. తెలుగులో దీన్ని సార్ అనే పేరుతో రిలీజ్ చేస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమాని పెద్ద ఎత్తున రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ మహా శివరాత్రి సందర్భంగా సినిమా విడుదల కాబోతోంది.

# దటీజ్..దిల్ రాజు..గ్రేట్ కదా!



నైజాం పంపిణీ రంగంలో పావులు కదిపి చదరంగం ఆడడం లో దిల్ రాజు ను మించిన వారు లేరు. ఎలా నెగ్గుకు రావాలి. ఎలా వెళ్తే ఏం సాధించవచ్చు అన్నీ పక్కాగా క్లారిటీ వుంది. ప్లానింగ్ వుంది. నైజాంలో మైత్రీ మూవీస్ సంస్థ మరి కొందరితో కలిసి పంపిణీ రంగంలోకి ప్రవేశించగానే కాస్త కంగారు పడ్డారు. మాటలు విసిరారు. కానీ అంతలోనే సర్దుకున్నారు. క్రైసిస్ మేనేజ్ మెంట్ కు దిగారు. తన దగ్గర వున్న బలమైన సంస్థల్లో ఒకటైన హారిక హాసిని ని ముందుగా టార్గెట్ చేసారు. వాళ్ల సినిమాలు బయటకు వెళ్లే ప్రమాదం వుందని, ముఖ్యంగా మహేష్–త్రివిక్రమ్ సినిమా జారిపోయే ప్రమాదం వుందని గ్రహించారు.వెంటనే తన దగ్గర వున్న ట్రంప్ కార్డ్ శాకుంతలం సినిమాను సరిగ్గా సితార నిర్మించిన సర్ మీదకు వేసారు. అక్కడే తన మిత్రుడు బన్నీ వాస్ సినిమా 'వినరో భాగ్యము విష్ణుకథ' వున్నా కూడా ఇలా చేసారేంటీ అని అందరూ కృశ్చను మార్కు ఫేస్ లు పెట్టారు. మరోపక్క తనకు పోటీ వస్తున్న ఆసియన్ సునీల్, సురేష్ సంస్థ జగదీష్ లను పిలిచి కాస్త గట్టిగానే క్లాస్ పీకారని బోగట్టా. దాంతో వాళ్లు కూడా కాస్త వెనక్కు తగ్గారు. మహేష్ సినిమాను కొనడానికి మైత్రీ మూవీస్ కు రేటు అడ్డం పడింది. హారిక హాసిని నుంచి భారీ రేటు ఎదురొచ్చింది. దాంతో వాళ్లు వెనక్కు తగ్గారు. దాంతో దిల్ రాజు తప్ప మరో ఆప్షన్ లేదన్న ఫీడ్ బ్యాక్ మహేష్ కు వెళ్లింది. ఇక ఆయన కూడా నో అనలేని పరిస్థితి.గత రెండు మూడు రోజుల్లోనే అంతా సెటిల్ అయిపోయింది. సితార సినిమాలు బుట్టబొమ్మ, సర్, మహేష్–త్రివిక్రమ్ సినిమా అన్నీ దిల్ రాజు కాంపౌండ్ లోకి వచ్చి పడ్డాయి. అంతే, శాకుంతలం సినిమా చటుక్కున ఫీల్డ్ లోంచి తప్పుకుంది. హిందీ డేట్ దొరకలేదనో, మరోటో రీజన్ కావచ్చు. కానీ తెరవెనుక అసలు సంగతి ఇదీ అని టాలీవుడ్ లో బలంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. మరో పక్క బన్నీ వాస్ కూడా తన సినిమా వినరో భాగ్యము విష్ణు కథ కూడా ఒక రోజు వెనక్కు జరుపుతున్నారు. దీంతో సితార నిర్మించిన 'సర్' సినిమాకు శివరాత్రి కి సోలో విడుదల దక్కింది.మరోపక్క దిల్ రాజు ఒక్కో నిర్మాతను పిలుస్తున్నారు. కలుస్తున్నారు. సినిమాలు చకచకా ఫైనల్ చేస్తున్నారు. ఇప్పటికే నాగ్ చైతన్య కస్టడీ సినిమా, రామ్ పోతినేని–బోయపాటి సినిమా కూడా దిల్ రాజు కు నైజాం ఏరియాకు మాట దొరికేసింది. దసరా సినిమాను వేరే వాళ్లు తెలుగు రాష్ట్రాలకు కొంటే నాలుగు కోట్లు అదనంగా ఇచ్చి మరీ దిల్ రాజు తీసుకున్నారు. ఈ ఫార్వార్డ్ ట్రేడింగ్ దిల్ రాజుకు తప్ప మరెవరికీ సాధ్యం కాదు. ముఖ్యగా ఆసియన్ సునీల్, సురేష్ బాబు ఎప్పటికీ చేయలేరు. బాలయ్య–అనిల్ రావిపూడి సినిమా కూడా దిల్ రాజుదే. మైత్రీ చేతిలో ఈ ఏడాది అమిగోస్, ఖుషీ మాత్రమే వున్నాయి.మొత్తం మీద నైజాం తన చేతి నుంచి జారిపోకుండా ఎక్కడ వేయాల్సిన తాళాలు అక్కడ వేసేసారు.

# ఏజెంట్ ఇంకో అయిదు రోజులు మాత్రమే



దర్శకుడు సురేందర్ రెడ్డి చిరకాలంగా చెక్కుతున్న శిల్పం 'ఏజెంట్'. ఎప్పుడో మొదలుపెట్టారు. చెక్కుతూనే వున్నారు. నిర్మాత అనిల్ సుంకర అలా భరిస్తూ వస్తున్నారు. నలభై కోట్ల ప్రాజెక్టు అన్నది ఎనభై కోట్ల మేరకు చేరింది. మొత్తం మీద సినిమా ఓ కొసకు చేరుకుంది. గత ఏడాది నుంచి ఈ సంక్రాంతి వరకు ఇదిగో వస్తుంది..అదిగో వస్తుంది అనుకున్నారు. ఆఖరికి ఏప్రిల్ లో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. రేపో, ఆ మర్నాడో రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ వస్తుంది.ఇదిలా వుంటే ఏజెంట్ టాకీ పార్ట్ మొత్తం పూర్తయింది. కేవలం అయిదు రోజుల ఛేజ్ మాత్రం ఇంకా బకాయి వుంది. విదేశాల్లో ఈ ఛేజ్ ను తీయాల్సి వుంది. పోస్ట్ ప్రొడక్షన్ తో కలిపి ఏప్రిల్ నాటికి సినిమా పక్కాగా రెడీ అవుతుంది.ప్రీ సమ్మర్ లో వస్తోంది. పైగా అఖిల్ చేస్తున్న ఈ సినిమాకు కాస్త బజ్ వుంది. అందువల్ల మంచి ఓపెనింగ్ పక్కాగా వుంటుంది.ఇదిలా వుంటే మార్కెట్ కు మించి ఖర్చు చేసిన సినిమా తీయడంతో నిర్మాత మీద అభిమానంతో హీరో అఖిల్ అదే బ్యానర్ లో మరో సినిమా చేస్తారని తెలుస్తోంది.

# మహేష్-త్రివిక్రమ్ సినిమాలో రమ్యకృష్ణ!



అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో రమ్యకృష్ణ నటించే అవకాశం కనిపిస్తోంది. మహేష్ తో హారిక హాసిని నిర్మించే సినిమాలో ఓ సీనియర్ హీరోయిన్ కు కీలకపాత్ర వుంది. శోభన అయితే ఎలా వుంటుంది అని ఆలోచించారు. ఆమె ను కాంటాక్ట్ చేయడమే ఒకంతట వీలు కాలేదు. మొత్తానికి హైదరాబాద్ వచ్చారు. మాట్లాడారు. అన్నీ జరిగాయి. కానీ డెసిషన్ పెండింగ్ లో వుంచారు. మరో ఆప్షన్ ఏమైనా వుంటుందా అనే ఆలోచనలు సాగుతున్నట్లు తెలుస్తోంది.రాజమాత రమ్యకృష్ణ ఇప్పటి వరకు త్రివిక్రమ్ సినిమాలో నటించలేదు. ఆమెను తీసుకుంటే సినిమాకు హై వస్తుందని భావిస్తున్నారు. గతంలో మహేష్ సరిలేరు నీకెవ్వరు సినిమాలో విజయశాంతి నటించారు. అప్పుడు చాలా హై వచ్చింది. ఇప్పుడు కూడా అదే విధమైన కాంబినేషన్ అయితే బెటర్ అని, అలాంటపుడు రమ్యకృష్ణ రైట్ ఛాయిస్ అని అనుకుంటున్నారు.రమ్యకృష్ణ, శ్రీలీల వీళ్లంతా షూట్ లో జాయిన్ కావడానికి ఇంకా టైమ్ వుంది. అందువల్ల రమ్యకృష్ణ ను మెయిన్ ఆప్షన్ గా పెట్టుకున్నారు. మిగిలిన చాయిస్ లు కూడా వెదుకుతున్నారు. మహేష్ సరసన పూజా హెగ్డే, శ్రీలీల నటిస్తున్న సినిమాలో ఇప్పటికే జగపతి బాబు వగైరా భారీ తారాగణం వుంది.

# ఖుషి..అసలు సంగతి ఇదీ!



సమంత కు ఆరోగ్యం అంతగా బాగా లేకపోవడంతో తాత్కాలికంగా ఆగిన సినిమా ఖుషీ. డిసెంబర్ నుంచి సమంత షూట్ కు వస్తారని వినిపిస్తూనే వుంది. కానీ ఆమెకు కుదరడం లేదు. ఇలాంటి నేపథ్యంలో మార్చి ఫస్ట్ వీక్ లో వస్తారన్నది లేటెస్ట్ టాక్. ".. ఒక వేళ సమంత రావడం ఇంకా ఆలస్యమైతే.." దర్శకుడు శివనిర్వాణ మరో ప్రాజెక్టు టేకప్ చేసే అవకాశం వుందని వార్తలు వచ్చాయి. ఇలాంటి నేపథ్యంలో అంతా హ్యాపీ అంటూ ఆయనే క్లారిటీ వచ్చారు. అసలు దీని అంతటి వెనుక ఏం జరిగింది?విషయం ఏమిటంటే నాగ్ చైతన్య తరువాత సినిమా ఇంకా ఫిక్స్ కాలేదు. వెంకట్ ప్రభుతో సినిమా చేస్తున్నారు. చాలా మంది చైతన్య డేట్స్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో శివనిర్వాణ అయితే చైతూ చేయడానికి సుముఖంగా వున్నారనే అభిప్రాయాలు వినిపించడం మొదలైంది. దాంతో పలువురు శివనిర్వాణను అప్రోచ్ అయినట్లు తెలుస్తోంది. అప్పుడు శివ నిర్వాణ 'ప్రస్తుతం తాను ఖుషీ కంప్లీట్ చేయాల్సి వుందని, ఒక వేళ ఖుషీ ఆలస్యమయ్యే పక్షంలో అది అలా వుంచి మరో సినిమా మైత్రీ కే చేయాలనే ఆలోచన కూడా వుందని' వెల్లడించారని బోగట్టా.అంటే ఖుషీ కనుక 'ఆలస్యమైతే' శివ నిర్వాణ మైత్రీ వారికే మరో సినిమా చేసే ఆలోచనలో వున్నారన్నది సారాశం. అదే వార్తలుగా బయటకు వచ్చింది. అంతే కానీ ఖుషీ పక్కన పెట్టేసారని, ఖుషీ చేయరు అని, ఖుషీ ఆగిపోయిందనీ కాదు. ఈ వార్తలు చూసిన సమంత కాస్త ఫీలయిన మాట వాస్తవం. అది అలా నిర్మాతలు, దర్శకుడు వద్దకు చేరి, క్లారిఫికేషన్ ఇచ్చే వరకు వచ్చింది.ఇదిలా వుంటే గౌతమ్ తిన్ననూరి సినిమా షెడ్యూలు ఎప్పటి నుంచి అనే డిస్కషన్లు స్టార్ట్ అయినపుడు కూడా మార్చి ఫస్ట్ వీక్ లో సమంత షూట్ కు వస్తే ఖుషి పూర్తి చేయాలని, ఒక వేళ రాలేకపోతే, అప్పుడు షెడ్యూలు ఆలోచన చేయాలని హీరో విజయ్ దేవరకొండ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. మొత్తం మీద మార్చి ఫస్ట్ వీక్ లో సమంత షూట్ కు వస్తే అన్నీ ఆటోమెటిక్ గా మాయం అయిపోతాయ. ఖుషీ..ఖుషీగా ఖుషీ సినిమా రెడీ అయిపోతుంది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989